WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం, జూన్ 3, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 257 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

**పోస్టాఫీసులు..ఆర్‌బిఐ శాఖల్లో మార్పు - ఆర్‌బిఐ కీలక ప్రకటన**




**ముంబై:**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు

TV3 CHANNEL

నీట్ పీజీ 2025

## పరీక్ష వాయిదా

త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి

2

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

- 12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు
- పండిరచిన రైతుల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం
- మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విజయవాడ,(నినాదం):**
పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడిరచారు. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండిరచారో ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేని దే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల ▸▸వివరాలు 2లో



## తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను సృష్టించిన జగన్

**శాంతిభద్రతలకు ప్రమాదంగా గంజాయి బ్యాచ్ - జగన్ తెనాలి పర్యటనను పునరాలోచించాలి: నాదెండ్ల**

జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఇప్పుడు వారే సంఘవిద్రోహ శక్తులుగా మారారని, దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు



### పర్యావరణం పరంగా

# కొల్లేరు కీలకం

**కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు**


కొల్లేరుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

- మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం
- ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది
- పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ

**అమరావతి (నినాదం):**
పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు.

## రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

**5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం**

2

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు,

## తెలంగాణ అవతరణ దినోత్సవం

- శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది.



### టెక్నాలజీ వినియోగంతో

# నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం
- సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



*టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు.*

2

**విజయవాడ, (నినాదం):**
విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో..

### బనకచర్లపై వేగం పెంచిన

## ఎపి ప్రభుత్వం

**కేంద్రానికి ప్రతిపాదనలు అందచేత**



2

*'పోలవరం - బనకచర్ల' ప్రాజెక్టుపై ఎపి ప్రభుత్వం వేగం పెంచింది. ఓ వైపు తెలంగాన నుంచి విమర్శలువస్తున్న వేళ మరింత చురుకుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లింది.*

## యోగా మన ఘన వారసత్వ సంపద

- యోగాంధ్రలో రోజుకో కార్యక్రమం
- ప్రతి ఒక్కరినీ భాగస్వాములనే చేసే లక్ష్యం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



2

యోగా మన ఘన వారసత్వ సంపద అని.. శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ టైమ్‌టేబుల్‌లో మొదటి అంశంగా చేసుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

### 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం

*తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు*

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- పథకాల్లో సన్న బియ్యం పంపిణీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం):**
తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. ▸▸వివరాలు 2లో

## విచారణకు హాజరు కాలేను



**11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్**

**హైదరాబాద్, (నినాదం):**
బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు

## దశాబ్దాల అనుభవం ఏమైంది బాబూ

**కూటమి ఏడాది పాలనపై జగన్ పోస్ట్**



**గుంటూరు,(నినాదం):**
చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైం దని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ▸▸వివరాలు 2లో

# రాష్ట్రంలో నియంత పాలన

- ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు
- అక్రమ కేసులతో భయభ్రాంతులు సృష్టించే యత్నం
- రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీస్ వ్యవస్థ దుర్వినియోగం
- నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్ట్‌లు దారుణం
- నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల



**గుంటూరు,(నినాదం):**
ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లా డుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా ▸▸వివరాలు 2లో

# రాజధానికి మరో 40వేల ఎకరాలు అవసరం



- అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ విలేజీ నిర్మాణం
- సిఆర్డిఎ సమీక్షలో చర్చించిన సిఎం చంద్రబాబు
- వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

**అమరావతి (నినాదం):**
రాజధాని అమరావతిలో ఎయిర్‌పోర్ట్ సహా స్మార్ట్ ఇండస్ట్రీస్ అంతర్జాతీయ క్రీడా నగరం కోసం 34 వేల ఎకరాల భూ సమీకరణ సరిపోదని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. ప్రజాభిప్రాయంతోనే భూ సమీకరణ నిర్ణయం తీసుకోవాలనుకున్నామని పేర్కొన్నారు. పెదకూరపాడు పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపామన్నారు. 24 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు భూ సమీకరణ నిబంధనలు 217 చ.కి.మీ వరకే ఉందని చెప్పారు. సోమవారం అమరావతిలో 48వ సీఆర్‌డీఏ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి పి. నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ.. భూ సమీకరణ నిబంధనల పరిధి పెంచేందుకు సీఆర్డీఏ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కొత్తగా సేకరించే 40వేల ▸▸వివరాలు 2లో

### వైమానిక రవాణా పరిశ్రమలో

# భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ




**న్యూఢిల్లీ, (నినాదం):**
అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ▸▸వివరాలు 2లో

## తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను సృష్టించిన జగన్

తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్‌ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్‌కు భయం లేకుండా తయారయిందని చెప్పారు. ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్‌లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

## బనకచర్లపై వేగం పెంచి ఎపి ప్రభుత్వం

అమరావతి, పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలు అందించారు. సుమారు రెండు గంటలపాటు సాగిన సమావేశంలో.. ఈ ప్రాజెక్టు వల్ల రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శికి రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి, నీటిపారుదలశాఖ అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రూ.81 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. భవిష్యత్‌లో స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని ఏపీ అధికారులు వివరించారు. మరోవైపు తెలంగాణ అభ్యంతరాలపైనా ఏపీ సమాధానం ఇచ్చింది.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది. 2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడిరచింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు- మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ పక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా

**న్యూఢిల్లీ, (నినాదం):** నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడిరది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేయడానికి కఇఊః a ాకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీం కోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ- ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ- ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఊః a ా వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

### తెలంగాణ అవతరణ దినోత్సవం

తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

### రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎa`లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ- గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

# రాష్ట్రంలో నియంత పాలన

చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్కిప్ట్ సిద్ధం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు- కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్కిప్ట్ ను సిద్ధం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు-ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు- వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు.

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు-చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్‌గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్ట పరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బంది పెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించే వారు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు- అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు- బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే ధాన్యం బకాయిలు రైతులకు చెల్లించాం. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం కొనుగోలు చేయని విధంగా ఖరీఫ్, రబీలో కలిపి దాదాపు 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. దానికి సంబంధించి రూ. 12,400 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ వేశాం. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు- బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం దూ. 360 కోట్లు చెల్లించి ధాన్యం కొనుగోలు పక్రియలో వారిని భాగస్వాములు చేశాం. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటుకల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతికను తీసుకొచ్చాం. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకూడదని రైతు సహాయక కేంద్రాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వ్యవసాయ సిబ్బందిని క్షేత్ర స్థాయికి పంపించి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం. వ్యవసాయాన్ని సాంకేతికతో అనుసంధానం చేసి దిగుబడి పెంచుతున్నాం. కాలువలను ఆధునీకరిస్తున్నాం. ఈ ఏడాది ప్రకృతి కూడా సహకరించడంతో 34 బస్తాలు పండిరచే రైతులు 60 బస్తాలు పండిరచారు. గ్రామాల అభివృద్ధి కోసం పల్లెపండుగ వంటి కార్యక్రమం తీసుకొచ్చాం. అలాంటి కార్యక్రమమే రైతుల కోసం తీసుకొస్తాం. ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు-వంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు.

# రాజధానికి మరో 40వేల ఎకరాలు అవసరం

ఎకరాలు అభివృద్ధి చేయాలంటే.. నిధుల సమీకరణకు మరో 2, 3 వేల ఎకరాలు అవసరమవుతుందని చెప్పారు. ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలంటే అధిక ల్యాండ్ అవసరమవు తుందని అన్నారు. జగన్ అసెంబ్లీలో తొలుత 30 వేల ఎకరాలు కావాలని.. ఇటీ-వల 500 ఎకరాలు చాలని అన్నారని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరో 40 వేల ఎకరాలు అవసరం అవుతుందని అథారిటీ- సమావేశంలో నిర్ణయించాం అని మంత్రి నారాయణ అన్నారు . రైతుల అంగీకారాన్ని తీసుకుని ల్యాండ్ పుల్లింగ్ జరుగుతుందని తెలిపారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం ఐదు వేల ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం.. 2500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తాయని అన్నారు. వీటితో పాటు- 2500 ఎకరాలకు స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని నారాయాణ పేర్కొన్నారు. అయితే, ల్యాండ్ పుల్లింగ్ నా లేక అక్విజషన్ చేయాలా అన్నదానిపై అభిప్రాయ సేకరణ చేయమని స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పామని మంత్రి నారాయణ తెలిపారు. వీలైనంత వరకు ల్యాండ్ పుల్లింగ్ చేయాలని అనుకుంటు-న్నాం.. 36 వేల ఎకరాలు పుల్లింగ్ లో ఇవ్వడానికి రైతులు అంగీకరించినట్టు- స్థానిక ఎమ్మెల్యేలు తెలిపారన్నారు..

## దశాబ్దాల అనుభం ఏమైంది బాబూ

ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలని, వారు వచ్చారా లేదా అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేశామని మంత్రి అనిత వెల్లడిరచారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. సుజనా చౌదరి నియోజవకర్గంలోనూ అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు- చేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టు-కోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం అని చెప్పారు. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు- భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం అని మంత్రి అనిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని లక్ష్యంగా పెట్టు-కున్నామనీ.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీ-మ్ కీలకంగా పనిచేస్తోందని, ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గిందని వివరించారు. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ సమావేశం అవుతారనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడంపై చర్చిస్తారు అని తెలిపారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. నెల రోజుల పాటు- కార్యక్రమాలు ఏర్పాటు- చేశామన్నారు. తమ పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది కాలంలో అందరూ గమనిస్తే.. ఎక్కడా హౌస్ అరెస్టులు లేవనీ, పరదాలు కట్టడం లేదనీ, చెట్లు- కొట్టడం లేదనీ, ప్రజలను ఇబ్బంది పెట్టడం లేదనీ తెలిపారు. సిఎం వస్తున్నారని షాపులు మూయడం లేదనీ, మంత్రులు వస్తున్నారని ట్రాఫిక్ ఆపడం లేదనీ అన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనీ, వారిపై ఎంత ప్రెజర్ ఉన్నా కూడా ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరని పోలీస్ శాఖ నిరూపించిందని ప్రశంసించారు. పోలీసు, వైద్యులంటే 24 గంటలు పనిచేసే పరిస్థితి అని, అయితే వారికి కూడా సెలవులు ఇచ్చే విషయంలో ఇబ్బంది రాకుండా చూసుకుంటు-న్నామని మంత్రి వంగలపూడి.అనిత చెప్పారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడిరచారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఆశయాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- నిరుపేదలకే సంక్షేమ పథకాలు
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- పేదలకు సన్న బియ్యం ఒక వరం
- భూభారతి తో రైతులకు మేలు
- మంత్రి తుమ్మల ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్ 2 (నినాదం న్యూస్) :** 12వ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఇచ్చినటువంటి తల్లి సోనియాగాంధీని తరించుకుంటూ జరుపుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ నందు నిర్వహించిన బహిరంగ సభలో తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత మనం అనుకున్నంత పద్ధతిలో అభివృద్ధి జరగలేదని కొంతమంది కోసమే కొంతమంది వ్యక్తుల కోసమే తెలంగాణని వినియోగించు కుంటున్నారని అటువంటి పార్టీని పక్కనపెట్టి తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పేదవర్గాలకి బడువర్గానికి న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రారంభించి, గత ప్రభుత్వ యొక్క పథకాలను కొనసాగిస్తూనే సోనియా గాంధీ ఇచ్చినటువంటి పథకాలన్నీ పేద, బడుగుల, రైతుల కోసం ఎన్ని కష్టాలున్నా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పథకాలను పూర్తి చేయాలని ఆకాంక్షతోటి ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. అధికారం కోల్పోయినటువంటి వాళ్ళు కొంతమంది అధికారం కోరుకుంటున్నారు, కొంతమంది ప్రతిరోజు వాట్సప్ ద్వారా సోషల్ మీడియా ద్వారా అబద్దాలను ప్రచారం చేసి ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి నిరోధకంగా వాళ్లు చేసినటువంటి ప్రయత్నాలు ప్రజలు నమ్మరని తెలియజేశారు. రేవంత్ రెడ్డి ని ఇబ్బంది పెట్టాలని అబద్ధాల తోటి మరిపించాలని చేసే ప్రయత్నం నిష్ఫలం, అది సాధ్యం కాదు అని అన్నారు. ఆయా పార్టీలకు విజ్ఞప్తి చేయదలచుకున్నాం. అందుకని కష్టాలు, నష్టాలను భరించుకుంటూనే అన్నమాట ప్రకారంగా రైతాంగంతో పాటు ముఖ్యంగా మహిళలకు అనేక కార్యక్రమాలు ప్రారంభించి ప్రతి మహిళను కోటీశ్వరాలను చేసి మహిళలందరూ సుఖసంతోషాలతో ఉంటే ఆ కుటుంబాలు ఆనందంగా ఉంటాయని తెలిపారు. ఆడ బిడ్డలు చదువుకొని తెలంగాణ రాష్ట్రంలో రేపు వచ్చేటటువంటి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలలో, ఇండియా స్కిల్ యూనివర్సిటీలో వాళ్ళ బిడ్డను చదివించి దేశానికి ప్రయోజనం వచ్చేటట్టుగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేమట్టా రాఘువయి దయానంద్ మాట్లాడుతూ.. 9 సంవత్సరాల తెలంగాణ పాలనలో నీళ్లు ఫామ్ హౌస్ కి వచ్చాయని, నిధులు కెసిఆర్ కుటుంబ సభ్యులకు అందాయని, నియామకాలు ఆ నలుగురినే వరించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టారని నిజమైన పోరాట యోధులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సత్తుపల్లి నియోజకవర్గానికి కేవలం 1200 ఇల్లు మాత్రమే వచ్చాయని, నేడు ఒక సంవత్సరంలోనే నియోజకవర్గానికి 3500 ఇల్లు ఈ ప్రభుత్వంలో వచ్చాయని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామ కమిటీల ద్వారానే లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నామని అన్నారు. తుమ్మల తర్వాతనే రుణమాఫీ జరిగిందని గత ఐదు సంవత్సరాల కాలంలో సీతారామ ప్రాజెక్ట్ అటకెక్కిందని నేడు వచ్చే వర్షాకాల సమయానికి సత్తుపల్లి వెంసూరు మండలాల్లో గోదావరి నీరు వస్తుందని తెలిపారు. అదేవిధంగా కల్లూరుగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వేగంగా నిర్మాణం జరుగుతుందని నేషనల్ హైవేపై మూడు ఎగ్జిట్ లు సాధించామని ఆగస్టు 15వ తారీకు నుండి హైవే మీద ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు.

**క్రోమ్ సిలికాన్ లిమిటెడ్**
(పూర్వపు) విబిసి ఫెర్రో అల్లాయ్స్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెస్సివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004.
CIN:L27101TG1981PLC003223 వెబ్‌సైట్: www.chromesilicon.com ఇ-మెయిల్: vbcfalhyd@gmail.com

**31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూన**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | ప్రస్తుత సం॥ర ముగింపు | క్రితం సం॥ర ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | | 31.03.2025 | 31.12.2024 | 31.03.2024 | 31.03.2025 | 31.03.2024 |
| | | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము. | 504.38 | 2,246.33 | 3,722.51 | 7,340.06 | 8,981.14 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌కు పూర్వము). | -7,478.14 | -243.59 | -2,516.29 | -8,594.16 | -2,484.77 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత). | -7,478.14 | -243.59 | 10.02 | -8,594.16 | 41.54 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టము) పన్నుల తర్వాత (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత). | -7,478.14 | -243.59 | 10.02 | -8,594.16 | 41.54 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)). | -7,701.38 | -243.59 | -551.85 | -8,817.40 | -520.33 |
| 6. | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్. | 1639.50 | 1639.50 | 1639.50 | 1639.50 | 1639.50 |
| 7. | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | -12,300.85 | -4,599.46 | -3,483.44 | -12,300.85 | 3,483.44 |
| 8. | నికర విలువ | 2,502.61 | 10,214.01 | 11,320.02 | 2,502.61 | 11,320.02 |
| 9. | డెట్ ఈక్విటీ రేషియో | NA | NA | NA | NA | NA |
| 10. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగక పోయిననూ) | | | | | |
| | 1. బేసిక్ | -46.97 | -1.49 | -3.37 | -53.78 | -3.17 |
| | 2. డైల్యూటెడ్ | -46.97 | -1.49 | -3.37 | -53.78 | -3.17 |
| 11. | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA | NA |
| 12. | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA | NA |

**గమనిక:** సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 మార్చి 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు పైన తెలిపిన ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.chromesilicon.com నందు కూడా లభ్యమగును.

క్రోమ్ సిలికాన్ లిమిటెడ్ తరపున
సం/- (పి.వి. రావు)
పూర్తి కాలపు డైరెక్టర్
DIN: 00149599

ప్రదేశం : హైదరాబాద్
తేది : 30.05.2025

## పార్కింగ్ చేసిన వాహనాలే టార్గెట్‌గా దొంగతనాలు

- వాహన దొంగలు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ సత్యనారాయణ



**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్) :** పార్కింగ్ చేసిన వాహనాలను టార్గెట్గా చేసి వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వాహనాల దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల వివరాలను విలేకరుల సమావేశంలో బాలనగర్ అడిషనల్ డిసిపి సత్యనారాయణ వెల్లడించారు. అడిషనల్ డిసిపి తెలిపిన వివరాల ప్రకారం నక్క శ్రీనివాసు (32) మహ్మద్ షోహెబ్ (26) వీరి ఇరువురు గత కొంతకాలంగా వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ జైలు శిక్ష సైతం అనుభవించినట్లు పేర్కొన్నారు. నక్క శ్రీనివాస్, మహమ్మద్ షో హెబ్ లు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 25 లక్షలు విలువ గల వాహనాలను దొంగిలించినట్లు వాటిలో ఒక హుండాయ్ వెర్నా కార్, ఒక అశోక్ లేలాండ్ మినీ వ్యాన్, మూడు యాక్టీవా స్కూటర్లు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్, ఒక బజాజ్ పల్సర్ 150 బైక్, ఒక యమహా ఎఫ్ జెడ్ బైక్, ఒక హొండా షైన్ బైక్ లను దొంగిలించినట్లు వివరించారు. ఈ ఇద్దరు దొంగలపై పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదైనట్లు అడిషనల్ డిసిపి తెలిపారు. ఈ సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేశం, డి ఐ కనకయ్య, పలువురు ఎస్సైలు, బాలానగర్ సిసిఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అత్యధిక మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం
- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్





**డోర్నకల్/మరిపెడ జూన్ 02 (నినాదం న్యూస్) :** మరిపెడ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్,ఇండ్ల పట్టాలు,కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రమంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్,కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ.రైతాంగానికి రైతు బీమా,పంట బీమా అదేవిధంగా అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు పదివేల చొప్పున ఎకరాకు ఆర్థిక సహాయం అందించామన్నారు.స్వేచ్ఛపూరితమైన పాలన మరి మనం చూస్తా ఉన్నాం గత పది సంవత్సరాల్లో ఒక నిరంకుశ పాలన పోలీసులతో కేసులల్లో ఎస్సీ అట్రాసిక్ కేసులలో మిమ్మల్ని అందరిని ఇబ్బంది పెట్టిన పరిస్థితి మీ అందరికీ తెలుసు అన్నారు. మంత్రి మాట్లాడుతూ.మన ఇందిరమ్మ రాజ్యంలో ఏ ప్రజలు ఏ పేద వాళ్ళకి మంచి చేయాలని తపన పడి గత ప్రభుత్వంలో చేసిన సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని చేస్తూ మాటలు హామీలు ఇచ్చామా మన నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా 8 లక్షల పంతొమ్మిది వేల కోట్లు ఆనాటి ప్రపోద్దుడు అప్పులు చేసిన 500 కోట్లు అసలు మిత్తి కడుతూ వాటిని చేస్తూ మరెన్నో కొత్త సంక్షేమ కార్యక్రమాలు ప్రతి పేదవాడికి అందించాలని చిత్తశుద్ధితో మన ఇందిరమ్మ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడికి మన ప్రభుత్వం ఈనాడే అందిస్తుంది.200 యూనిట్లు ఉచిత విద్యుత్తు,ఆడబిడ్డ ఆర్టీసీ బస్సులో ఎంత దూరం ప్రయాణం చేసిన రూపాయి లేకుండా అమ్మవారి గుడికి గాని ఎల్లాలి అంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, ఈనాడు చేసే కార్యక్రమం కానీ పేదవాడికి జబ్బు చేస్తే 10 లక్షల రూపాయల వరకు రాజు ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఉచిత వైద్యం ఆనాటి ప్రభుత్వం పేదోడు పిల్లల స్కూల్లో చదువుతుంటే కనీసం సరిగ్గా బువ్వ పెట్టే వాళ్ళు కాదు ఆడపిల్లలకే చార్జీలకే సరిపోయేది అన్నారు. ప్రతి సోమవారం నాడు రాష్ట్రంలో ఏ పేదవాడు ఇబ్బంది పడకుండా గ్రీన్ ఛానల్ ద్వారా డబ్బులు కూడా వేస్తున్నాము ఈరోజు కూడా అధికారులతో మాట్లాడాను పేదవాళ్ల అకౌంట్లో జమ చేస్తుంది.మన ప్రభుత్వం ఆనాటి గ్రామాల్లో పేదవాళ్లు గిరిజనులు దళితులు బీసీలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఒక రోల్ మోడల్ రెవిన్యూ చట్టంలా ఉండే విధంగా అహర్నిశలు కష్టపడి ప్రజల కోసం తీసుకొచ్చాం రైతుల మెచ్చే నచ్చే చట్టంగా అది మీకు చుట్టాల ఉండే విధంగా చట్టాన్ని తయారు చేసాం మోడల్గా మొదటిగా నాలుగు జిల్లాలలో నాలుగు మండలాల్లో మొదలుపెట్టా రెండో విడత 28 జిల్లాలలో 28 మండలాలు మొదలుపెట్టాం చివరగా మూడవ తారీకు నుంచి ఎమ్మార్వో స్థాయి అధికారులు వారి టీము మీ గ్రామానికి వస్తారు ప్రజలు ముందు తెలియచేస్తారు. రెవిన్యూ అధికారులు తీసుకొస్తారు మీ సమస్యలు మీ ఇంటికొచ్చే అధికారులు పరిష్కరిస్తారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అలాగే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు షీల్డ్ బహుకరించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కలెక్టర్,డిప్యూటీ కలెక్టర్, ఆర్డిఓ,ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్ చంద్ర రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ గడ్డం వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్రెడ్డి, అజీజ్ పాషా,గండి వీరభద్రం, అలువాల ఉపేందర్, కొండం దశరథం,కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మి నారాయణ,బుర్ర నవీన్ యాదవ్,భాషిపంగు రవి కాంత్,మల్లికంటి రాజు,జరుపుల విజయ్,సర్వర్,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, వాంకుడోత్ రవినాయక్,జాటోత్ భావ్సంగ్,యూకూబ్పేషా,బొడ్డు వెంకన్న,జాటోత్ సురేష్,బల్లెం రవి, పాపనా యక్,గంధసిరి భిక్షపతి, తొట్టి గౌతం,గండి బుచ్చిబాబు,బానోత్ చీనా,అమృనాయక్,పొన్న వినయ్, సాయి,మహేష్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల ప్రతినిధి, జూన్2 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 1193 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు మంజూరు కాని వారు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. పారదర్శకంగా ఇళ్ల పట్టాల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్మిళ్ళ వేణు, సంబంధింత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు నగదు ప్రోత్సాహం



**చేవెళ్ల జూన్ 2( నినాదం న్యూస్):** విద్యార్థుల జీవితాల్లో తొలి అడుగు పదవ తరగతి కీలక పాత్ర వహిస్తుందని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. ఏప్రిల్ 30న గత విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఆ పాఠశాల విద్యార్థిని వద్దే వైష్ణవి 600ల మార్కులకు గానూ 541 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విషయం తెలిసిందే. సోమవారం స్కూల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తమ పాఠశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల బృందం వైష్ణవికి రూ.10,000 నగదు ప్రోత్సాహం అందించి, శాలువా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు కెప్టెన్ అంజన్ గౌడ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించి పలు విద్య సూచనలు చేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గౌతమ్, నిఖితలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, రేషన్ డీలర్ వీరాస్వామి, యువ నాయకులు తరుణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ జూన్ 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఆనంద్ తల్లిదండ్రుల షష్టిపూర్తి కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయినేత, సింహ యాదవ్, మురళి కృష్ణ, జగదీష్ గుప్తా, శంకర్ నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యమ రథసారథి కేసీఆర్

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ పతాకమును, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సీనియర్ నాయకులు కార్యకర్తలతో స్వీట్లు తినిపించుకొని ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చుటకు ఉద్యమ రథసారథి కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే నిదర్శనంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 02(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద, తెలంగాణ చౌక్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేసి అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిండం మన అందరి కర్తవ్యం అన్నారు. వారి ఆశయ సాధన కోసం మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం అసెంబ్లీలో, బయట ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో తాహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, భాజపా సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, గజ్జల లక్ష్మణ్, అన్నం గణపతి, పార్పెల్లి రాణి, రమేష్, సంతోష్ ఠాకూర్, కొండ తిరుపతి, అర్జున్, కోట వేణు యాదవ్, సదానందం, సాయి, పురుషోత్తం, పోషం మున్సిపల్ సిబ్బంది, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

### ఐటిఐలో ఉచిత శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం



**మల్లాపూర్, జూన్ 02 (నినాదం న్యూస్):** మెట్ పల్లి పట్టణంలోని లక్ష్మి ప్రైవేట్ ఐటిఐ లో ఉచిత షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు లక్ష్మీ ప్రైవేట్ ఐటిఐ ప్రిన్సిపాల్ లవంగ రాజశేఖర్ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన( పి ఎం ఎస్ జిఎం బి) పథకంలో భాగంగా వారం రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నాట్టు తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి స్కిల్ డెవలప్మెంట్ ధృవీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు రెండు రోజుల్లోగా తమ వివరాలను నేరుగా ఐటిఐకి వచ్చి నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు చారవాణి ద్వారా 7799643643 సంప్రదించగలరు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

**మహాదేవపూర్ జూన్2(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి మతిస్థిమితం సరిగా లేక రోడ్లపై తిరుగుతున్న మహిళను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి మృతి చెందిన సంఘటన మహాదేవపూర్ లో చోటుచేసు కుంది. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన సుంకే గౌరక్క సంవత్సర కాలంగా మతిస్థిమితం సరిగా లేక రోడ్లపై తిరుగుతుందని ఆదివారం రాత్రి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయని వెంటనే మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారని చికిత్స పొందుతూ ఆమె చనిపోయినట్లు డాక్టర్ నిర్ధారించాడని వివరించారు. మృతురాలి కుమారుడు సుంకే రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తు : జిల్లా జడ్జి సీ.రత్న పద్మావతి



**జగిత్యాల, జూన్ 2 (నినాదం న్యూస్) :** చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడు తుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పని చేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యష్ణశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ పటిష్టత..
# నీటిమీద రాతలు !

సంపాదకీయం

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రలు గుండెల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రంలోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడి బయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీ యోద్యమంగా సాగాలి.

# అనితర సాధ్యాలు..
# సంగం లక్ష్మీబాయి సేవలు

### జూన్ 3..
### సంగం లక్ష్మీబాయి వర్థంతి


తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్త శుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురా లుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్ధ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి.

సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మించారు. బాల్యం లోనే తల్లి దండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చనిపోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్యమైంది. కార్వే విశ్వ విద్యాల యం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువుకున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరు కున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు.

ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరే కించారు. ఉప్పు సత్యాగ్రహం (1930–31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు.

### స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో

సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణలో సారథ్యం వహించారు. 1950లో భూదానోద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947–48లో తెలంగాణ విమోచనోద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్ర మాలలో పాల్గొన్నారు.



### 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభ మయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరు లైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలా దేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాలయాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హోమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచిపోలేనివి.

లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు. 1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నికయ్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.



హైదరాబాదు యాదవ మహా జన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరా బాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షు రాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధి కారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీనరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఫీజుల నియంత్రణలో
# ప్రభుత్వం విఫలం

### దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం

విజయవాడ, :

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెను భారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు–, కార్పొరేట్‌కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజలు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

## శారీరక, పర్యావరణ
# ఆరోగ్య ప్రదాత సైక్లింగ్ !

**(03 జూన్ "ప్రపంచ సైకిల్ దినోత్సవం" సందర్భంగా)**

బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నో ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహద పడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ, మన కుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలు రకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 03 జూన్ రోజున "ప్రపంచ సైకిల్ దినోత్సవం" లేదా "వరల్డ్ బైసికిల్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది.




సుస్థిరాభివృద్ధి దిశగా సైక్లింగ్:

శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా "ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

సైకిల్ ఘన చరిత్ర:

1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అను వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా"లవుఫ్‌మెషిన్" లేదా "స్విఫ్ట్‌వాకర్" అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900ల్లో మధ్య తరగతి/అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కిమీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీపరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది.

డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది, సైకిల్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్ పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలి

### పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి
### స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్ల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంధాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర



గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంథాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

- కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు
- పర్యావరణంతో పాటు ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ
- కొల్లేరుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, జూన్ 2 (నినాదం న్యూస్):** పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమిక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమిక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమిక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

## రాష్ట్రంలో నియంత పాలన

- నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల



**గుంటూరు, (నినాదం న్యూస్):** ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటువంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్దం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణామాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్‌పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ-వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్ ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటువంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టుముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేదని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారన్నారు.

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం
- సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



**విజయవాడ, జూన్ 2 (నినాదం న్యూస్):** టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవు తామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ.2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయవాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనారాయణపురం పీఎస్ పరిధిలో రైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ 10 కెమెరాలు.. రౌడీషీటర్లు ప్రతి ఆదివారం సంతకం చేయాలని, వారు వచ్చారా లేదా అని గుర్తించడానికి ఫేస్ రికగ్నిషన్ కెమెరాలు ఏర్పాటు చేశామని మంత్రి అనిత వెల్లడించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు. సుజనా చౌదరి నియోజకవర్గంలోనూ అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు- చేయడానికి సిద్ధమయ్యారని తెలిపారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి కెమెరాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. దొంగతనాలు జరగకుండా పోలీసులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఏ నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పోలీసులు పట్టు-కోగలుగుతున్నారు అంటే.. ఇన్విజిబుల్ పోలీసింగ్ ద్వారానే సాధ్యం అని చెప్పారు. పోలీసులు లేకపోయినా డ్రోన్ రోజూ పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు- భరోసా ఇవ్వడం ఒకవైపు.. మరోవైపు నేరస్తుల సంఖ్య తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం అని మంత్రి అనిత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని లక్ష్యంగా పెట్టు-కున్నామనీ.. ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గంజాయిని అరికట్టేందుకు ఈగల్ టీ-మ్ కీలకంగా పనిచేస్తోందని, ఈ మధ్య కాలంలో గంజాయి సాగు తగ్గిందని వివరించారు. ఒడిశా పోలీసులతో ఈ వారంలో మన డీజీపీ సమావేశం అవుతారనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడంపై చర్చిస్తారు అని తెలిపారు. జూన్ 21న విశాఖలో నిర్వహించనున్న యోగా డే కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. నెల రోజుల పాటు- కార్యక్రమాలు ఏర్పాటు- చేశామన్నారు. తమ పోలీసులు కూడా 5 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది కాలంలో అందరూ గమనిస్తే.. ఎక్కడా హౌస్ అరెస్టులు లేవనీ, పరదాలు కట్టడం లేదనీ, చెట్లు- కొట్టడం లేదనీ, ప్రజలను ఇబ్బంది పెట్టడం లేదనీ తెలిపారు. సిఎం వస్తున్నారని షాపులు మూయడం లేదనీ, మంత్రులు వస్తున్నారని ట్రాఫిక్ ఆపడం లేదనీ అన్నారు. ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారనీ, వారిపై ఎంత ప్రెజర్ ఉన్నా కూడా ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరని పోలీస్ శాఖ నిరూపించిందని ప్రశంసించారు. పోలీసు, వైద్యులంటే 24 గంటలు పనిచేసే పరిస్థితి అని, అయితే వారికి కూడా సెలవులు ఇచ్చే విషయంలో ఇబ్బంది రాకుండా చూసుకుంటున్నామని మంత్రి వంగలపూడి.అనిత చెప్పారు.

## దశాబ్దాల అనుభవం ఏమైంది బాబూ

కూటమి ఏడాది పాలనపై జగన్ పోస్ట్

**గుంటూరు, (నినాదం న్యూస్):** చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

# ఫీజుల మోత...?





- చదువుల పేరుతో నిలువు దోపిడీ...?
- పాఠ్యపుస్తకాలు, మా దగ్గరే కొనాలనే రూల్?

**పటాన్‌చెరు, జూన్ 2 (నినాదం న్యూస్):** శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్న తీరుగా కార్పొరేట్ పాఠశాలలు పనిచేస్తున్నాయి. సామాన్య జనాలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయి. ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలల యా జమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి చేస్తున్నాయి. పుస్తకాలు, స్కూల్ బ్యాగులు ఇలా విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ప్రైవేట్ స్కూల్స్‌లో విక్రయించరాదని ప్రభుత్వం హుకూం జారీ చేసింది. అయితే అందుకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొత్త ప్రణాళికలు రచిస్తున్నాయి. పాఠశాలల్లోనే పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇలా విద్యార్థులకు కావాల్సిన సామగ్రిని విక్రయిస్తున్నారు. నర్సరీ మొదలుకొని 10వ తరగతి వరకు పదుల సంఖ్యలో స్టడీ మెటీరియల్ అంటూ 3000 నుంచి 10,000 వేలా రూపాయలకు విక్రయిస్తూ ప్రతియేటా లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను భేఖాతరు చేస్తూ యథేచ్ఛగా పాఠశాలల్లోనే పుస్తకాలను విక్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవటం గమనార్హం. పటాన్ చెరు, రామచంద్రాపురం, అమీన్ పూర్ , బొల్లారం 100కు పైగా ప్రైవేట్ పాఠశాలలుండగా వాటిల్లో సుమారు 40వేలకుపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవడం యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నియంత్రించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి..**

విద్యను ప్రైవేటు పాఠశాలలు వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాలు, ఫీజుల పేరుతో అడ్డగోలు గా దోపిడీకి పాల్పడుతున్నాయి. అధిక ఫీజులు ఎల్ కే జీ 30, 50 వరకు వసూలు చేయడమే కాకుండా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులు ఇలా విద్యార్థులకు అవసరమైన వాటిని విక్రయిస్తూ రూ.వేలకు వేలు సొమ్ము చేసుకుంటున్న ప్రైవేటు స్కూళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. నిబంధనలు పాటించని పాఠశాలల అనుమతులను వెంటనే రద్దు చేయాలి. అవసరమైతే సదరు పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆళ్లపల్లి. జూన్ 2 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రజా పరిషత్, తాసిల్దార్ కార్యాలయాలలో ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ రాఘవరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సోమేశ్వర్ పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణలు చేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వైరా, జూన్ 2 (నినాదం న్యూస్):** వైరా కొనిజర్ల ఎన్కూర్ మండలాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ వేణు. ఏసిపి కార్యాలయంలో ఏసీపీ రహమాన్ జాతీయ జెండాలను ఎగరవేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జయపాల్, సిఐ సాగర్, ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రోపాలిటన్ సంస్కృతి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- రాష్ట్ర అవతరణ దినోత్సవంలో రాచకొండ సిపి సుధీర్ బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్02, (నినాదం న్యూస్):** దేశంలో ఉన్నత ప్రమాణాలు కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు ఈరోజని అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు అంబర్పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ.. దేశంలో మెట్రోపాలిటన్ సంస్కృతి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి 500 సంవత్సరాల చరిత్ర ఉందని, అన్ని మతాలు, వర్గాల వారిని ఏకం చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుందని అని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు అత్యధిక ప్రోత్సాహం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, డిసిపి ఎస్బిజి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, డీసీపీ కార్ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

- ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, డా"వెంకటేశ్వర్లు, మధు
- ఉద్యమకారులకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సన్మానం



**కొడంగల్, జూన్ 02 (నినాదం న్యూస్):** తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కోడంగల్ లోని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులైన ఎరన్ పల్లి శ్రీనివాస్(తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు),డాక్టర్ వెంకటేశ్వర్లు(కొడంగల్),మధుసూదన్ రెడ్డి (రుద్రారం),ఉడిమేశ్వరం మధు, బాలరాజ్ గౌడ్(ఎరన్ పల్లి) సముద్రమ్మ(పర్సాపూర్) వెంకటయ్య,రాములు(లక్ష్మి పల్లి) అశోక్ (ఇంధనూర్)లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ సాధ్యమైందన్నారు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అనేక పోరాటాలు చేశారన్నారు,తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు,సబ్బండ వర్గాలు సమష్టిగా, స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొన్నాయని తెలిపారు,రాస్తారోకోలు, సకల జనుల సమ్మెలో ఉద్యోగుల పెన్‌డౌన్, విద్యార్థుల తరగతుల బహిష్కరణ, వంటావార్పు, కళాకారుల ఆటాపాటలతో దూంధాంలు ఇలా అనేక రకాలుగా ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపారనీ కొనియాడారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి లాంటి ఉద్యమ కారులెందరో తమ ప్రాణాలను సైతం రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు,అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వార్థ రాజకీయ నాయకుల చేతుల్లో విలవిలలాడుతుందన్నారు,అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు, తెలంగాణ ఉద్యమకారులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఉడిమేశ్వరం మధు, రుద్రారం మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలన్నారు,తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షతో అనేకమంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చాలామంది ఉద్యమకారులకు గుర్తింపు రాలేదని కొంతమందికి మాత్రమే అక్కడక్కడ పదవులు ఇచ్చారన్నారు,ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులే ముందుండి కొట్లాడుతున్నారనీ గుర్తు చేశారు. కాబట్టి ఇప్పటికైనా ఉద్యమకారులను రాష్ట్ర నాయకత్వం గుర్తించాలన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, డాక్టర్ నవాజ్,రఘునాథ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు బిచ్చిరెడ్డి,మల్లేష్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి


- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, జూన్ -2 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమ వారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,లి ప్రజలతో పాటు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారి దశాబ్దాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, ఇందుకై అధికారులు చిత్తశుద్ధి తో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికం-ఆదాయం అందివ్వడమే వెస్టీజ్ ప్రధాన లక్ష్యం

- కొడంగల్‌లో వెస్టీజ్ 21వ వార్షికోత్సవ వేడుకలు



**కొడంగల్, జూన్ 02 (నినాదం న్యూస్):** వెస్టీజ్ కస్టమర్ లకు ఆరోగ్యం మరియు ఆదాయం అందివ్వడమే వెస్టీజ్ కంపనీ యొక్క ప్రధాన లక్ష్యమని యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ వెంకట్రాములు అన్నారు. సోమవారం కొడంగల్ లో వెస్టీజ్ 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 21 సంవత్సరాలు గా ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి వచ్చిన ప్రతిఒక్కరినీ కస్టమర్ గా తీసుకుని వారి కుటుంబాల్లో ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ, ఆదాయాన్ని అందిస్తూ, అందరికీ ఆనందాన్ని పంచుతూ ముందుకెళ్తుందనీ అన్నారు. హెూమ్ కేర్, బ్యూటీ కేర్, అగ్రి కేర్ వంటి అనేక రకాల ప్రొడక్టు లు అందిస్తూ అద్భుత ఫలితాలు సాధిస్తూ,నూతన ప్రణాళికలతో నెట్వర్క్ మార్కెటింగ్ లో ఇండియా లో నెంబర్ వన్ గా ఎదిగిందన్నారు. రాబోయే 2030 నాటికి ప్రపంచం లోని నెట్వర్క్ మార్కెటింగ్ లో టాప్ 10 స్థానానికి వెళ్ళబోతుందనీ ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో క్రౌన్ డైరెక్టర్ బాలకృష్ణ, స్టోర్ నిర్వాహకులు మల్లేశం,సిల్వర్ డైరెక్టర్ మాసాని వెంకటయ్య, చెన్నప్ప, డైరెక్టర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో రాష్ట్రావతరణ వేడుకలకు హాజరైన నాయకులు



ఖమ్మం, జూన్ 02 (నినాదం న్యూస్):బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి తదితరులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రాష్ట్రావతరణ వేడుకలకు హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన వేడుకలలో వేలాదిమంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు, మధుసూదనాచారిలు జాతీయ జెండాను ఎగురవేశారు.అలాగే,తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు,పూలుజల్లారు."జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు"అనే నినాదాలు మిన్నంటాయి. సమావేశంలో హరీష్ రావు, రవిచంద్ర , మధుసూదనాచారి,అజయ్ కుమార్ తదితర ప్రముఖులు కేక్ కట్ చేసి ప్రసంగించారు.డోలు,డప్పు, టపాకాయల చప్పుళ్లు, నినాదాలు, కేరింతలతో తెలంగాణ భవన్, దాని పరిసర ప్రాంతాలు హోరెత్తాయి.ఈ వేడుకలలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ మంత్రులు మల్లారెడ్డి,పొన్నాల లక్ష్మయ్య,సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,వాణీ దేవి,ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద,కాలేరు వెంకటేష్,చింతా ప్రభాకర్,ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర బమ్మెర రాంమూర్తి, గజ్జెల నగేష్,దూదిమెట్ల బాలరాజు యాదవ్,కోతి కిశోర్ గౌడ్ తదితరులు ఎంపీ రవిచంద్రకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరైన వారంతా పరస్పరం రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## టీయూసీఐ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్): ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా ప్రథమ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకున్నామన్నారు. మహాసభలో పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో టీయూసీఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.

## ఫిర్యాదుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన హ్యూమన్ రైట్స్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్): డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి విషయంలో మోసానికి పాల్పడి తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ సభ్యులు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్యకు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నగరానికి చెందిన కాలేవర్ జ్యోతి అనే మహిళ తన తండ్రితో కలిసి డిచ్ పల్లి మండలం బీబీపూర్ తాండలో భూమి కలిగిన గారెపల్లి సుజాత నుంచి 2023 అక్టోబర్ 5న కొనుగోలు చేశారు. రూ.28 లక్షల డబ్బులు తిరిగి చెల్లించి సంబంధిత భూమిని రీరిజిస్ట్రేషన్ చేసుకోవాలనే ఒప్పందంతో భూమి కొనుగోలు జరిగింది. గతేడాది సెప్టెంబర్ 18న?గారెపల్లి సుజాత, విఠల్ రాథోడ్ లు సంబంధిత భూమిని డిచ్ పల్లి మండలం కమలాపూర్ కు చెందిన మహిళకు విక్రయించేందుకు రూ.5 లక్షల అడ్వాన్స్ తీసుకుని మోసం చేశారు. మొత్తం డబ్బులు చెల్లించి సంబంధిత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తప్పుడు ఫిర్యాదులు చేశారని తెలిపారు. సంబంధిత భూమి వివాదంలో ఉందని ప్రచారం చేస్తున్న వారిపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలేవర్ సుజాత, రవీంధర్, హ్యూమన్ రైట్స్ సభ్యులు తేలు సరిత, పుప్పాల గీత, మోహన్ తదితరులున్నారు.

## టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుక



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయావరణలో సోమవారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలి ఉద్యమాలలో అసువులు బారిన అమరవీరుల త్యాగఫలమే నేడు జరుపుకుంటున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు అతిక్ అహ్మద్, కెపి సునీత, ప్రకాష్, కోశాధికారి దినేష్ బాబు, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, ఇందిర, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్, రాజేశ్వర్, శ్రీరాములు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ గుర్తింపు లేని నిషిత ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్):సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) అనుమతులు లేకుండానే ఏడాది కాలంగా సీబీఎస్ఈ పేరిట తరగతులు నిర్వహిస్తున్న నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్ కలెక్టరేట్ ఏవోకు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోని అమ్మ వెంచర్ లో ఏడాది కాలంగా నిషిత ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత స్కూల్ కు సీబీఎస్ ఈ బోర్డు అనుమతి లేకున్నా కేవలం దరఖాస్తు చేసిన పత్రంతోనే తమకు అనుమతి ఉందని, సెలబస్ అమలు చేస్తున్నామని, కర్యూలం ఫాలో అవుతున్నామని, ప్రజలను మోసం చేస్తున్నామన్నారు. ఏడాది కాలంగా సీబీఎస్ఈ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల ఫీజులు వసూల్ చేశారని ఆరోపించారు. స్టేట్ బోర్డు అనుమతి ఉన్నప్పటికీ సీబీఎస్ఈ అనుమతి పేరిట విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసగిస్తున్న నిషిత ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు.

# ఆర్థికభారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులు అందించాం
- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు
- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల





ఖమ్మం, జూన్2(నినాదం న్యూస్): గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు.ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. జడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ.. ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోనియమ్మ వల్లనే సాధ్యపడింది

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం,జూన్ 02(నినాదం న్యూస్): తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా , తెలంగాణ ప్రజల మనోభావాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని నాటి కాంగ్రెస్ పార్టీకేంద్ర ప్రభుత్వం, తల్లి సోనియమ్మ దయవలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, మాజీ జెడ్పిటిసి డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.జూన్ 2వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ, కామేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఐకెపి వెలుగు, ఏవో తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో మరియు ముచ్చర్ల %ఇ%రోడ్డులో నూతనంగా ఏర్పాటైన పురుగుమందుల దుకాణము ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో జరిగిన ఆంధ్ర తెలంగాణ పెద్దల ఒప్పందమును ఆంధ్ర నాయకులు ఉల్లంఘించడం వలన తెలంగాణకు సాగునీటి వనరులలో, ఉద్యోగ అవకాశాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో తీరని అన్యాయం జరగటం వలన 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం జరిగిందని, నాటి నుండి 1200 మందికి పైగా విద్యార్థులు అమరవీరులయ్యారని, రాజకీయ కుట్రల వలన ఆ ఉద్యమం ఆగిపోయిందని, తరువాత 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని, శ్రీకాంతాచారి లాంటి నిరుద్యోగులు తెలంగాణ కోసం 300 మందికి పైగా బలిదానం చేశారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు, అధికారులు ఒకే తాటిపై నిలిచి మా తెలంగాణ మాకు కావాలని పెన్ డౌన్ కార్యక్రమం, సకలజనుల సమ్మె తదితర కార్యక్రమాల వల్ల ప్రభుత్వాన్ని నిలదీయడంతో, సమస్యను అర్థం చేసుకున్న సోనియమ్మ చలవతో 2014 ఫిబ్రవరి 18 వ తారీఖున ప్రత్యేక తెలంగాణ బిల్లును లోక్ సభలో, తర్వాత రాజ్యసభలో ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పతనమవుతుందని తెలిసినా తెలంగాణ కోసం త్యాగం చేసిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. జూన్ 2,2014 న ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం 3లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్నది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వలన, చేసిన అరాచకాలు దోపిడీల వలన 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో వెనకబడిపోయింది. ఉపయోగంలో లేకుండా కొన్ని ప్రాజెక్టులను, పథకాలను పెట్టి అధికారులు నాయకులు దోచుకున్నారని, నిరుద్యోగం పేదరికం మాత్రం అంతే ఉన్నదని, వలసలను అరికట్ట లేకపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు ఇంకా రోజురోజుకి కష్టతరం అయ్యాయని విమర్శించారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి సంక్షేమానికి రైతాంగ అభివృద్ధికి, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి విద్య వైద్యం కొరకు ఎంత ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరియు మేనిఫెస్టోలో ప్రకటించకుండానే రాజు యువ వికాసం కింద నిరుద్యోగులకు రుణాల మంజూరు, రేషన్ షాపులలో సన్న బియ్యం ఇంకా బీసీల కు కులగణన జరిపించి 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లు లాంటి బృహత్తర కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ కామేపల్లి ఎమ్మార్వో, ఎండిఓ ఏవో, వెలుగు సీసీలు, కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ సిబ్బంది, ధరావత్ లాలూ నాయక్, అంబడిపూడి సత్యనారాయణ,మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, వంశీ, మాన్ సింగ్ పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో తెలంగాణ అవతరణ దినోత్సవం



మణుగూరు, జూన్ 2 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు సోమవారం మణుగూరు లో ఘనంగా నిర్వహించారు. మణుగూరులో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ముఖ్యంగా సింగరేణి కాలరీస్ సంస్థతెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మణుగూరులో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో రవీంద్రారెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ అవతరణ ఉత్సవాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి కార్యాలయంలో మండల మాజీ అధ్యక్షులు గురజాల గోపి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి వందనాన్ని స్వీకరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లికి వందనం సమర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవం ప్రారంభించారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు అయోధ్య చారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరవీరులకు జోహార్లు సమర్పించారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలాలే ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణకు పునాది పడిందని అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అప్పులు కుప్పలు తిప్పలుగా ఉన్నాయని ఇప్పుడిప్పుడే అప్పులోనుంచి కోల్పోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులన్ని చతికల్పడ్డాయని దీంతో వందల కోట్లు రూపాయలు నీటిపాలు అవ్వడం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మేననిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి వారికి ఇందిరమ్మ చేయూత పథకాలను అమలు చేసి న్యాయం చేస్తుందన్నారు.

## స్నేహ సొసైటీలో అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన సిద్ధయ్య



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్) : నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగ పాఠశాలలు , హెచ్ఐవి నివారణ కార్యక్రమంల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్, కార్యదర్శి, ఎస్.సిద్ధయ్య పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎందరో వ్యక్తులు ప్రాణం చేశారని దీని కొరకు 1200 మంది తెలంగాణవాసులు వారి జీవితాలను త్యాగం చేశారని వారిని అందరిని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అజెండాతో తెలంగాణ రాష్ట్ర వాదం గట్టిగా వినిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని నేడు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ యువత స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుందని తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కోశాధికారి శివప్రసన్న, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన రావు, టి ఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న వివిధ ప్రాజెక్టులలో పని చేసే సిబ్బందిని సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎన్. విమల, ఉపాధ్యాయురాలు, అన్విత కౌన్సిలర్, ఇంద్రాణి, ఉపాధ్యాయురాలు, రవిరాజ్ అవుట్ రీచ్ వర్కర్లు ఉన్నారు.అనంతరం స్నేహ సొసైటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులైన ఎస్ జ్యోతి, పి రాజేశ్వరి, బాబా గౌడ్, జీవన్రావు, సిద్ధయ్య, ప్రమీల, బాలరాజు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అంధుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, స్నేహ టి ఐ సిబ్బంది, హెచ్ఆర్జీలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. నగరంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వినాయక్ నగర్ లోని అమరవీరుల పార్కు వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. సంక్షేమంతో పాటు సామాజికన్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందన్నారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణే అన్నారు. కులగణనను పారదర్శకంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లాలో ఈ రబీ 2024-2025 సీజన్ లో 700 కేంద్రాల ద్వారా 8,19,665 మెట్రిక్ టన్నుల ధాన్యంను 1,05,774 మంది రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. సన్న వడ్ల బోనస్ క్వింటాలుకు రూ. 500 భాగంగా రబీ 2024-25 లో 7,26,419 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యంను రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. ఇప్పటి వరకు కనీస మద్దతు ధర ప్రకారము 1899.52 కోట్ల రూపాయలను నేరుగా వారి యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేశామన్నారు. జిల్లాలో 19,490 ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యం కాగా 16,286 ఇండ్లు మంజూరు చేశామన్నారు. వానాకాలం 2025-26 సీజన్లో వ్యవసాయ శాఖ 5.61 లక్షల ఎకరాల సాగు అంచనాతో ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి మరణించిన 55 గల్ఫ్ బాధితుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల ఎన్ ఆర్ఐ ఎక్స్ గ్రేషియా కింద మొత్తం 2 కోట్ల 75 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. 2024-25 సంవత్సరానికి 42.061 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టీజీవో ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఖమ్మం,జూన్ 02(నినాదం న్యూస్): టీజీవో భవనం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవో జిల్లా అధ్యక్షులు జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ జాతీయ జెండాను సోమవారం ఎగరవేయడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమములలో మలిదశ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగులు కీలకపాత్ర వహించడం జరిగింది. సకల జనుల సమ్మె రిలే నిరాహార దీక్షలు వంటావార్పు రైలు రోకో సాగరహారం భద్రాచలం రాముడు తెలంగాణలోనే ఉండాలని ఆనాడు TGO రాష్ట్ర అధ్యక్షులు మరియు TGEJAC రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహారదీక్షకు కూర్చోడం జరిగింది. వారి త్యాగ ఫలితంగానే భద్రాది రాముడు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలోనే ఉంచడం జరిగింది. విద్యార్థులు సకలజనులు ఉద్యోగులు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యమ సమయంలో అనేక త్యాగాలు చేయడం జరిగింది . వారి ఫలితంగానే ఈ రోజున మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై TGO రాష్ట్ర అధ్యక్షులు TGEJAC సెక్రటరీ జర్నల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారి నాయకత్వంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వము నుంచి సానుకూల పరిష్కారం వస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మన్యం రమేష్ బాబు హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్. పి .విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి .జి. ఉషశ్రీ టీజీఎల్ఏ 475 రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .కొప్పిశెట్టి సురేష్, జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, మోదుగు వెంకటేశ్వర్లు, జల్లే పుష్పరాజ్ గోపాలకృష్ణ, యాకయ్య, రాంబాబు, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి కీలక భూమిక పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి, డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ గారికి, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలదండలతోని పుష్పాంజలి ఘటించడం జరిగింది.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన
# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా

**నర్సంపేట, జూన్ 2(నినాదం న్యూస్):**
బీజేపీ కార్యాలయంలో జాతీయ పాతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం ఆవిష్కరణ చేశారు.అనంతరం రాణా మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, అరువది ఏళ్ల ఆరాటం, ప్రజల ఆత్మగౌరవ పోరాటం,తెలంగాణ అమరవీరుల పోరాటం ఫలితంగా, కీ.శే, సుష్మా స్వరాజ్ వంటి ఎందరో మహానీయులు త్యాగదనంతో స్వరాష్ట్రం సాధించిందన్నారు.శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం,మరెందరో విద్యార్థుల పోరాటంతో అవతరించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు.తెలంగాణ పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారికి నివాళులు అర్పిస్తున్నట్లు రాణా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన
# ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుంది

- మరిపెడలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

**డోర్నకల్/మరిపెడ జూన్ 02 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక తీర్చిన ఘనత మాజీ సీఎం తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కే దక్కుతుందని మానుకోట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మరి పెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ముందు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కోరికను ప్రాణ త్యాగానికై సిద్ధమై స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఎందరో విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ భూభాగాన్ని పచ్చని మాగాణినిగా తీర్చిదిద్దిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు.విద్యా,వైద్యం,పరిశ్రమ,రైతంగం, సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేసి ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్,గుగులోత్ వేంకన్నా,లతీఫ్,మాజీ వార్డ్ కౌన్సిలర్ లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ ఎంపీటీసీ భూక్యా జ్యోతి రాంమూర్తి మండల నాయకులు కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో సత్తా చాటిన రేస్ కళాశాల
## -జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు

**కోదాడ, జూన్ 2 (నినాదం న్యూస్):**
జాతీయస్థాయి ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై మే నెలలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలను సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కేటగిరి వారిగా ఇస్లావత్ ఉత్తేజ్ 988వ ర్యాంక్, పి .వంశీ 3110 వ ర్యాంక్, పి.సూర్యప్రకాష్ 3277, సయ్యద్ హుజైఫా 4477 ర్యాంకుల సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వసంత వెంక రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో పేరొందిన 23 ఐఐటి కళాశాలలో ప్రతి ఏడాది రేస్ విద్యార్థులు వివిధ కోర్సులలో ఇంజనీరింగ్ సీట్లు పొందుతున్నారు. ఈ ఏడాది అడ్వాన్స్ ఫలితాలలో 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన కార్పొరేట్ విద్యను రేస్ కళాశాల అందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉద్యోగులందరూ
# జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం
## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్) :**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగాంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి అధికారులతో సమావేశమయ్యారు. జిల్లా అభివృద్ధికి అధికారులు ఎప్పటిలాగే కృషి చేయాలని, ప్రభుత్వ ప్రాధామ్యా పథకాల అమలతో ఎప్పటికప్పుడు నల్గొండ జిల్లా ను ముందుంచేలా చూడాలని కోరారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో రానున్న 100 రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించి, ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ,పిడి రాజకుమార్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి
## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్) :**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖా స్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా తెలిపాతి అన్నారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ రోజు కేవలం 15 మంది ఫిర్యాదుదారులు మాత్రమే ఫిర్యాదులను సమర్పించగా, ఆ ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదును పంపిస్తూ సాధ్యమైనంత త్వరగా ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుకు పరిష్కారాన్ని తెలియజేయాలని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కాకపోతే ఎందుకోసం కాలేదో ఆ వివరాలను సైతం తెలియజేయాలని, అలాగే కలెక్టర్ కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగానికి సైతం వెంటనే ఫిర్యాదు పరిష్కారం పై తెలియజేయాలని చెప్పారు .మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ఆమె ఆదేశించారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు ఫిర్యాదులను స్వీకరించారు.

# అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

- 2047 విజన్ డాక్యుమెంటు రూపొందించాం
- 20617 కోట్ల రుణమాఫీ చేశాం
- సమీకృత విద్యుత్ కార్యాలయాన్ని ప్రారంభించిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్) :**
అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో విజన్ డాక్యుమెంటు రూపొందించామని తెలిపారు సంక్షేమం సామాజిక న్యాయం గ్రీనర్జీ ఇన్నోవేషన్ ఇండస్ట్రీ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35,964 మందికి 20617 కోట్ల రుణమాఫీ అమలు చేశామని అన్నారు నీటిపారుదల రంగం నుండి ప్రక్షాళన చేసి తెలంగాణ రాష్ట్రాన్ని యావత్ భారత దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అదేవిధంగా సూర్యాపేట పట్టణంలో 7 61 కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ టి జి ఎస్ ఎస్ డి సి ఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో కలిసి ప్రారంభించారు. జిల్లాలో వ్యవసాయం అధికంగా సాగు చేస్తున్నందున రైతులకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని విద్యుత్ శాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఆర్డిఓ వేణుమాధవ్,, ఈ ఈ కృష్ణారెడ్డి, డి శ్రీనివాసులు, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈ శేఖర్ ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**నర్సంపేట, జూన్ 2(నినాదం):** నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణ,అన్ని మండల కేంద్రాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు నల్లా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీ 25సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రా సాధన కోసం ఉద్యమాలు చేసి,రాష్ట్రాన్ని సాధించి,పది సంవత్సరాలు కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసి దేశంలోని మొదటి స్థానంలో నిలిపారన్నారు.మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలు ఆవిష్కరణ చేసి అమరులకు నివాళులర్పించి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడమైనది.అన్ని మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, జూన్ 2(నినాదం):**
జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి,అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి సోమవారం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు,సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేయడం ద్వారా యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు, నర్సంపేట నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామన్నారు. 175 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో ఇళ్లకు ఖర్చు చేస్తున్నామని,మున్సిపాలిటీ పరిధిలో 500 ఇండ్లు, 25 కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చు పెట్టి పేదవారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. వీటికి సంబందించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుంద న్నారు.అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన యువతీ యువకులతో పాటు రైతులకు సైతం లబ్ధి చేకూరే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తున్నామ న్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు,ఎన్ ఎస్ యు ఐ.ఐ ఎన్ టీ యు సి,కిసాన్ సెల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మంగపేట, జూన్ 02 ( నినాదం న్యూస్ ) :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మంగపేట తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ( పరిశ్రమల శాఖ ములుగు జిల్లా మేనేజర్ ) సిద్దార్ధ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీ.వీ.ఆర్. సూరి , రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ తోట రమేష్, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీయం అప్పారావు, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ పొదెం మేనక, మంగపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రత్యేక అధికారి ( మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంటివ్ ) ఆలేటి సుదర్శన్, వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యాప్తంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎంపీడీఓ భద్రు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, యేసుపాదం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**మహాదేవపూర్ జూన్ 2, ( నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీలో డిఎల్పిఓ వీరభద్రయ్య, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏ ఓ సుప్రజ్యోతి, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, లింగంపల్లి శ్రీనివాసరావు, రాంశెట్టి మనోజ్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారు, ప్రభుత్వాధికారులు, ఆయా గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



# మూసివేసిన పాఠశాలలను తెరిపించాలి

**చింతపల్లి, జూన్ 2 (నినాదం న్యూస్):**
నల్లగొండ జిల్లాలో మూసివేసిన పాఠశాలలను ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో తెరిపించాలని ఏబీవీపీ నల్గొండ జిల్లా హాస్టళ్ల కన్వీనర్ యనమల గోపీచంద్ డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాలో సుమారు 300 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని, ఒక్క దేవరకొండ నియోజకవర్గంలోనే 130 పాఠశాలలు మూసి వేయబడ్డాయని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి హాబిటేషన్లో బడి ఈడు పిల్లలున్న ప్రతి బడిని తెరిపించాలని ఆయన కోరారు.లేని యెడల సమగ్ర కార్యాచరణ ప్రకటించి ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తామని ఆయన తెలిపారు.ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ప్రాథమిక పాఠశాలలకు జీవం పోయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ గురుకుల పాఠశాలలలో అమలు చేసే మెనూ అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నగర హాస్టల్స్ కన్వీనర్ తులసిరామ్, మోడల్ కళాశాల జాయింట్ సెక్రెటరీ వినయ్, సాయి, హేమసుందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ ఘటన చారిత్రాత్మకం
## -మాజీ ఐఏఎస్ అధికారులు



**కోదాడ,జూన్ 2(నినాదం న్యూస్):**
పాకిస్తాన్లోని ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర ఘటన చారిత్రాత్మకమని విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎంవి రెడ్డి బురి రామయ్యలు పేర్కొన్నారు సోమవారం హైదరాబాదులో చైతన్యపురి అపోలో కాన్ఫరెన్స్ హాల్లో కోదాడ ప్రవాసఆత్మీయ సమితి. సెల్యూట్ టు సోల్జర్స్ పేరుతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు... దేశ భద్రత రక్షణలో త్రివిధ దళాలు నిబద్ధతతో పనిచేసేయని వారి సేవలను గుర్తించాలన్నారు.. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న మేజర్ సాయి భార్గవ్ తన అనుభవాలను వివరిస్తూ పాకిస్తాన్ డ్రోన్లను ఎలా తిప్పి కొట్టామో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ అధికారులు స్వర్ణ రెడ్డి స్వామి నరసింహారెడ్డి రామనాథం సుదర్శన్ దయాకర్ రెడ్డి నరసయ్యలను ఘనంగా సత్కరించారు.. సంఘోజు నాగాచారి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అపోలో అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపల్ మధుసూదన్ చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు కోదాడ ఆర్పీఎస్ సమితి సభ్యులు అంజయ్య శ్రీనివాస్ కళింగరావు సతీష్ వెంకటేశ్వరరావు నారాయణరావు శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

# దళితులకు అందని ఇందిరమ్మ ఇండ్లు

**చింతపల్లి, జూన్ 2( నినాదం న్యూస్ ):**
పూరి గుడిసెలలో అద్వాన స్థితిలో జీవనం సాగిస్తున్న దళితులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు మాసని పెద్దయ్య ఆరోపించారు.మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక దళితులకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడం శోచనీయమన్నారు. రెండు, మూడు ఎకరాల భూమి ఉన్న బీసీలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. అర్హులైన పేద దళితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు.

# సోనియాగాంధీ కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్రం : మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 2 ( నినాదం న్యూస్) :**
సోనియా గాంధీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు సోమవారం 12 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత శ్రీమతి సోనియా గాంధీకి దక్కుతుందని తెలిపారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కృషి చేస్తున్నారని తెలిపారు.మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**చింతపల్లి, జూన్ 2 (నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మం డల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాను మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ ప్రజల కష్టసుఖాలు తెలిసిన ఏకైక నాయకుడు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నట్లు తెలిపారు.రాష్ట్ర నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లంకి చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి ఖాలేద్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
03 జూన్ 2025
www.ninadam.co.in

## గుమ్మడిదల భూ బాధితులకు న్యాయం జరిగే వరకు వెంటే ఉంటా..

- మాజీ మంత్రి హరీష్‌రావు



**పటాన్‌చెరు, జూన్ 2 (నినాదం న్యూస్):** గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూమి విషయంలో న్యాయం జరిగే వరకు బాధిత రైతులకు తాను తోడుంటానని మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు హరీష్ రావును కలిసి తమ సమస్యలు వివరించారు. రైతుల వేదన విన్న హరీష్ రావు వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు... గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఒక్కో రైతుకు 600 గజాల భూమిని ఇవ్వాలని నిర్ణయించామని, దాని విలువ సుమారు 60 లక్షలు, నేటి ప్రస్తుత విలువ 2 కోట్లు ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా లగచర్లలో రైతులకు పరిహారం చెల్లించి ఉద్యోగాలు ఇచ్చినట్లు, అదే తరహాలో గుమ్మడిదల రైతులకూ న్యాయం జరగాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం పరిహారం అంశంలో గ్రామ పంచాయతీలో మూడు రెట్లు, మున్సిపల్ పరిధిలో రెండు రెట్లు ఇవ్వాలని చెబుతోందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుత భూమి విలువ 7.5 లక్షల రూపాయలు కాబట్టి మున్సిపల్ ప్రాంతంగా 15 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. అయితే రైతుల అసలు నష్టానికి ఇది సరిపోదని, తగిన పరిహారం, ఉద్యోగంతో పాటు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మండల పార్టీఅధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నాయకులు బాలకృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి, రాజశేఖర్, మంగయ్య, మల్లేష్ గౌడ్, సదానంద రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి ఆంజనేయులు యాదవ్, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లేష్, మోహన్, బీరప్ప, నారాయణ యాదవ్, పెంటయ్య, రాజు,రైతులు పాల్గొన్నారు.

## యువత ప్రజా సేవలో ముందుండాలి



**మహేశ్వరం, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరులకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ అడ్వాన్సుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, యువత ప్రజాసేవలో ముందుండాలని అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పరిధిలోని చెన్నారం గ్రామంలో ముస్లిం సోదరులు, నాయకులకు ఫైసల్ మహమ్మద్ హాజీ కు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. రానున్న దసరా, దీపావళి, రంజాన్, బక్రీద్, మీలాద్ అన్ మీ, గణేష్ ఈద్ – ఈ – మీలాద్ – అన్ – నబీ, బోనాలు దీపావళి పండుగ నేపథ్యంలో ఆత్మశాంతి (గంగ జమున) ప్రజలందరూ హిందూ, ముస్లిం ఏకతాటిపై రావాలని శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. స్నేహితులు బంధువులు మిత్రులు సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో యువత సభ్యులు ముందుండాలన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రోజుల్లో మహానగరంలో 24 వర్కింగ్ అవర్స్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కడ్తాల్ మండలం జనసేన అధ్యక్షుడు సర్య నాయక్, ఆర్. మున్నా నాయక్, ఎం. మల్లారెడ్డి, జె. వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్టు సింగ్, అభిమానులు, పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జూన్ 2 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు. చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల వెల్డింగ్ కార్మికుల ట్రేడ్ యూనియన్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన పటన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక రంగం నేపథ్యం నుండి వచ్చిన తాను అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లోనూ అసంఘటితరంగా కార్మికులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. హాజరైన రుద్రారం పీఏసీ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, గోపాల్, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, బందరాజు, రామకృష్ణ, సంఘం అధ్యక్షులు చిన్నారావు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అల్వాల్, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి బిఆర్ఎస్ పార్టీ యువకులు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను స్థానిక కార్పొరేటర్లు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎన్నో అవమానాలను వివక్షలను ఎదుర్కొని తెలంగాణ సాధన కోసం కష్టనష్టాలను ఎదుర్కొని ఆత్మ బలిదానాలు ఇచ్చిన సందర్భాలను గుర్తుకు చేసుకోవాలని అదేవిధంగా తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ సాధించడానికి సారధిగా వ్యవహరించి ఆత్మ బలిదానానికి సిద్ధపడి తెలంగాణ సాధించిన తర్వాత అత్యంత తక్కువ కాలంలోనే దేశంలో నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టి బంగారు తెలంగాణ కు శ్రీకారం చుట్టిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని గుర్తుచేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లడ్డు నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, నార్ల సురేష్, జేఏసీ సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసులు, లక్ష్మణ్ గౌడ్ శోభన్ బాబు, శరణగిరి, అరుణ్ కుమార్ ,సందీప్ రెడ్డి, జావేద్, మహేష్,సురేష్, హనుమంతు చారి, దేవేందర్, శివశంకర్,పవన్ ,ప్రశాంత్ రెడ్డి రేవంత్ రెడ్డి సతీష్, నిఖిల్ రెడ్డి, వినయ్,, అధిక సంఖ్యలో యువకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను స్మరించుకుందాం

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన
- చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో, అంబేద్కర్ కూడలిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం
- జాతీయజెండా ఆవిష్కరించిన నీలం మధు



**పటాన్‌చెరు, జూన్ 2 (నినాదం న్యూస్):** ఎన్నో సంవత్సరాల అలుపెరుగని పోరాటం,ఎందరో అమరవీరుల త్యాగాలకు గుర్తు తెలంగాణ రాష్ట్రమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్కుల్లోని ఎన్ఎంఆర్ కార్యాలయంలో, చిట్కుల్ అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల పట్ల వివక్షతను వ్యతిరేకిస్తూ నీళ్లు, నిధులు, నియామకాలు, స్వపరిపాలన నినాదాలతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసి తొలి, మలి దశ ఉద్యమాలలో ఎంతో మంది తమ ప్రాణాలను అర్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు. తెలంగాణ గడ్డ పోరాటాలకు అడ్డ అని పదేండ్ల బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసి తెలంగాణ ఆకాంక్షలకు విలువిచ్చిన కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వివరించారు. ముఖ్యంగా 10 ఏళ్ల పాలనలో అనగదొక్కబడిన వర్గాలకు పెద్ద పీట వేస్తూ ఇందిరమ్మ తరహాలో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. అన్ని కులాలకు వర్గాలకు సమ న్యాయం లభించాలని దేశానికి ఆదర్శంగా నిలిచేలా బీసీ కులగణనను చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి చారిత్రాత్మక ఘట్టాలకు తెరతీసారని ప్రశంసించారు. సకల జనులకు సంక్షేమం లభించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మిన రేవంత్ రెడ్డి ఆ తరహాలోనే సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం చేయబడిన అమరుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ అమరు త్యాగాలను గుర్తిస్తున్నారని అదే విధంగా తెలంగాణ కవులకు కోటి రూపాయల నగదు పురస్కారం ఈరోజు అందజేస్తున్నారు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్,సుధాకర్ రెడ్డి, ముత్తంగి అశోక్,షేక్ అజ్జు, వెంకటేష్, మురళి, సురేష్, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల పోరాటానికి ఫలితం ప్రత్యేక తెలంగాణ

- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జూన్ 2 (నినాదం న్యూస్):** దశాబ్దాల కాలపు ప్రజల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం.. తోడ్పాటుతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని. అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయం, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణల కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం తొలిదశ పోరాటం బీజం వేయగా.. మలిదశ పోరాటంలో. సబ్బండ వర్గాలు ఒక్క తాటిపై నిలిచి సుదీర్ఘ స్వప్నాన్ని సాకారం చేసుకున్న మరుపు రాని రోజు అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబనను అందించడం జరిగిందని తెలిపారు. విద్యా వైద్యరంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి ఉచితంగా కేజీ నుండి పేజీ వరకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరి సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపిన గొప్ప నాయకుడు కేసీఆర్



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయాలు కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ సమాజాన్ని ఏకం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని తనదైన దార్శనిక పాలనతో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెం.1గా నిలిపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, ఈఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జవహర్ నగర్ జూన్ 2 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు..అభివృద్ధికి మలుపు అనేనినాదంతో సోమవారం ప్రత్యేక అధికారి మంగతయార్ కమిషనర్ వసంత ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన ఆర్థిక అభివృద్ధి తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నగేష్ బాబు, ఆర్వో వెంకటేష్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహజసిద్ధమైన నిత్యవసరాలతోనే ఆరోగ్యకరమైన జీవనం

- జవహర్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య



**జవహర్‌నగర్, జూన్ 2 (నినాదం న్యూస్):** సహజసిద్ధమైన నిత్యవసరాలతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని, రసాయన పదార్థాలకుదూరంగా ఉండి ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా వైపు పయనించిఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జవహర్ నగర్ సర్కిల్ఇన్స్పెక్టర్ సైదయ్య అన్నారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ ప్రాంతంలో స్వచ్ఛతాఫుడ్, స్పైసెస్ ప్రాసెసింగ్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ బైరపాక గుణదేవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఇద్రీస్అలీ సమక్షంలో సోమవారం నూతన ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య హాజరై మాట్లాడుతూ ఆధునిక కాలంలో కల్తీ ఆహార పదార్థాలు వేగంగా మార్కెట్లోకి విస్తరిస్తున్నాయని, ప్రజలుగమనించి నిత్యవసరాలపై దృష్టిసారించి, సహజసిద్ధమైన వస్తువులనే వాడుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే జీవితం సుఖమయం అవుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం బాగుండాలని యువత స్వచ్ఛమైన పదార్థాలను అందజేసేందుకు చిన్నపాటి ప్రాసెసింగ్ యూనిట్ను నెలకొల్పి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ప్రాసెసింగ్ యూనిట్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఇద్రీస్అలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పరామారావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సరితావెంకటేష్, జవహర్ నగర్ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు సదానంద్, నాయకులు బైరపాక బెంజిమెన్, నీలం వెంకన్న, యాదగిరి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కీసర ప్రతినిధి, జూన్ 02, (నినాదం న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అదేవిధంగా 100 రోజుల ప్రణాళికను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా జంక్షన్ డెవలప్మెంట్ వనమహోత్సవం సైటును సందర్శించడం జరిగినది. అనంతరం గోధుమకుంట వార్డు కార్యాలయం పరిధిలో నూతన పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## వాడవాడలా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**అల్వాల్, జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు మహిళ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాల కడలిని దాటుకొని... ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది

- ఉద్యమ స్ఫూర్తితోనే... బంగారు తెలంగాణ సాకారమైంది
- జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్‌నగర్, జూన్ 2( నినాదం న్యూస్):** త్యాగాల కడలిని దాటుకొని ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని మాజీమేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మేయర్ మేకల కావ్యఆధ్వర్యంలో సోమవారం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ఉద్యమనేతగా మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన మాటలన్నీ నేడు అక్షర సత్యాలై కళ్ళముందే సాక్షాత్కరిస్తున్నాయని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ప్రజలు ఉద్యమాకాలకు, లాఠీదెబ్బలకు ఎదురొడ్డి తెలంగాణను సాధించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి,సంగీతారాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవరామ్, జవహర్ నగర్ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకరాచారి, నాయకులు బండి నవీన్ గౌడ్, ఎల్లస్వామి,భాస్కర్ ఖాసీ సిద్ధులుయాదవ్, సతీష్ యాదవ్, శ్రీనివాస్, శేఖర్, శోభ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కీసరలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కీసర ప్రతినిధి, జూన్ 02 (నినాదం న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కీసర మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల భూతు అధ్యక్షులు కార్యకర్తల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేసి, ప్రత్యేక తెలంగాణ కొరకై అసువులు బాసిన అమరవీరుల ప్రశాంతి కొరకై, వారిని మరొక్కసారి స్మరిస్తూ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా ఆర్టికల్ మూడు ప్రకారం ఎక్కడైతే వనరులు ఉండి వెనుకబడి ప్రాంతాలను చిన్న రాష్ట్రాలుగా చేయవచ్చు అని ప్రతిపాదనను రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ని స్మరిస్తూ కీసర మండల అధ్యక్షుడు పూలమాల వేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, కీసర మండలంలోని 10 గ్రామాల నుండి పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**కాప్రా జూన్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జగన్ పలు విభాగాల అధికారులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ తాత విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యాలయం పై జాతీయ జెండాను ఎగరవేశారు. కాప్రా మండల రెవెన్యూ కార్యాలయంలో... తహసిల్దార్ సుచరిత జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యోగ సంఘాల ఐకాస చేపట్టిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచేందుకు ప్రభుత్వంతో కలిసి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో కానీ సంక్షేమ సంఘాల నేతలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, ఏ ఎమ్ హెచ్ ఓ మధుసూదన్ రావు, టిపిఎస్ రాజేందర్, ఏఎంసి లు శానవాజ్ , ఆనంద్, నాగార్జున, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, వార్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజు గౌడ్, సుధాకర్, విజయ్ రాజ్, టాక్స్ ఇన్స్పెక్టర్ జహంగీర్ , బిల్ కలెక్టర్లు ఖదీర్, ముఖేష్, శివరాజ్, రామకృష్ణ , సత్యనారాయణ, కాపుర మండల డిప్యూటీ తాహసిల్దార్ ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరేంద్ర సాయి, రమేష్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ అడ్వాన్స్డ్ ఫలితాలలో అల్ఫోర్స్ అద్భుత విజయం

- 1,000 లోపు 4గురు విద్యార్థులు,
- 2,000 లోపు 11 మంది విద్యార్థులు
- 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము మా అల్ఫోర్స్ విద్యార్థుల, సంస్థల గొప్పదనం
- డా వి.నరేందర్ రెడ్డి చైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు






కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) : సోమ వారం రోజున ప్రకటించబడిన ఐఐటి అడ్వాన్స్ 2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించారు. అజ్మీరాపురుషొత్తం నాయక్ 166వ ర్యాంకు సాధించగా, పి.ఎస్. సాయిధృవ 557, ఎన్. అనిరుద్సాయి 657, బి. అదిత్యా 945, 2.2 1203, . 1224, 2. 1329, 5.5 1506, 2. 1604, బి.చైత్రవ్ రాజు 1640, ఇ. శశిలాల్ 1899, కె. విరేంద్ర ప్రసాద్ 2120, డి. కార్తిక్ 2150, ఎస్. విఘ్నేష్ 2293,డి. అభిరామ్ 2349, ఎ. శశిప్రి తమ్ 2463, ఇ. అంకీత్సాయి 2613, మహ్మద్బులాక్ 2766, డి. విశాల్ 2917 ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని మరింత పెంచారని ఈ సందర్భంగా తెలియజేయుచున్నా ను.1,000 లోపు 4 మంది విద్యార్థులు,2,000 లోపు 11 మంది విద్యార్థులు,3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాధించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. నీట్ ఎప్సెట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారు. ఐఐటి–2025 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను వారి తల్లిదండ్రులను మన: స్ఫూర్తిగా అభినందిస్తున్నాను ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము

## ఉర్సు ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

- బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించి న ఏసిపి మాధవి
- భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలి
- దర్గా కమిటీకి పలు సూచనలు చేసిన ఏసీపీ



జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్న సందర్భంగా సోమవారం హుజరాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసీపీ శ్రీమతి మాధవి మరియు జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాకు సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి దర్గా కమిటీకి పలు సలహాలు,సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్య నిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సమీర్, అక్రమ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మల్యాల, జూన్ 2 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మల్యాల మండలంలో సోమవారం ఘనంగా పథకావిష్కరణ నిర్వహించారు .తాసిల్దారు కార్యాలయం వద్ద తాసిల్దారు వసంత ,ఎంపీడీవో స్వాతి, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, కొండగట్టులో ఈవో శ్రీకాంత్ రావు ,పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్, సోనియాగాంధీ గుడి ముందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి వివిధ కార్యాలయల వద్ద అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న పింగిలి ప్రశాంత్ రెడ్డి

- నిరుపేద వృద్ధుడికి అండగా నిలిచిన ఏసీపీ



జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) : పింగిలి ప్రశాంత్ రెడ్డి ఈ పేరు తెలియని వారు జమ్మికుంట చుట్టుపక్కల ఎవరు ఉండరు. తన పేరును జిల్లాలు రాష్ట్రాలు దాటి ఇతర దేశాలకు తీసుకుపోయిన ఘనత ఆయనకే దక్కుతుంది. నిత్య జనగణ మనతో ప్రపంచ వ్యాప్తం గా జమ్మికుంటకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన అప్పటి సీఐ ప్రస్తుత కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ప్రశాంత్ రెడ్డి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాజీపేట లో ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రశాంత్ రెడ్డి, సోమవారం జమ్మికుంటలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తదనంతరం తిరిగి వెళుతుండగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో రాచ పల్లి వెంకటయ్య అనే వృద్ధుడు ( 70) మండుటెండలో తన వృత్తిగా చెప్పులు కుట్టుకుంటు ఎండలో ఉండగా ఆ సంఘట నను చూసి చలించి పోయిన ప్రశాంత్ రెడ్డి వెంటనే ఆగి, ఆ వృద్ధుడి వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వృద్ధుడి భార్య చనిపోయిందని, ఇద్దరు కుమారులు ఉన్నారని, కుమారుల పరిస్థితి కూడా బాగాలేదని అన్నారు.ఇద్దరు బిడ్డల పెళ్లిళ్లు చేసి పంపించానాని,తెలిపారు. తనకి ఉండ డానికి ఇల్లు కూడా లేదు అని, ఇక్కడ చెప్పులు కుట్టుకుంటూ జమ్మికుంట బస్టాం డ్ లో పడుకుంటానని, ప్రశాంత్ రెడ్డికి వివరిం చారు. వెంటనే స్పందించిన ప్రశాంత్ రెడ్డి, అతనికి తక్షణ సహాయం 2,000 రూపాయలను అందించి నీకు అండగా నేను ఉంటాను అధైర్య పడకు అని ఆ వృద్ధునికి ధైర్యం చెప్పి అతని ఓదార్చారు, అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆ వృద్ధుడికి సంబంధించిన బాధ్యతలు నేను తీసుకుంటానని,నెలకు 2000 పంపిస్తానని, శాయంపేట స్థానిక నాయకులకు ఫోన్ చేసి రాచపల్లి వెంకటయ్య కు ఒక చిన్న గృహం అక్కడ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన ఖర్చు తాను పెట్టుకుంటా నని, తెలిపారు. మానవత్వానికి మరో పేరు అయినా ఏసీపీ ప్రశాంత్ రెడ్డిని అక్కడ ఉన్న స్థానికులు చూసి హర్షం వ్యక్తం చేశారు. ఖాకీ అంటే కఠినంగా ఉంటారని కానీ ఆ కాకి చొక్కా వెనుక ఒక మంచి మనసున్న మానవత్వం కలిగిన వ్యక్తి ఉంటాడని ప్రశాంత్ రెడ్డి మరోసారి నిరూపించారు. గతంలో ప్రతిని త్యం నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొని ఒక వృద్ధుడికి కూడా తన సొంత డబ్బులతో నూతన వస్త్రా లు పంపించి మానవత్వాన్ని చాటుకు న్నా రు. ప్రశాంత్ రెడ్డి చౌరస్తాల ఆగడంతో ఆయన అభిమా నులు ఆయనను చుట్టుముట్టి సెల్ఫీలు దిగుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం




వెల్గటూర్, జూన్2 (నినాదం న్యూస్): వెల్గటూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో రాపెల్లి శేఖర్,ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు,ఎంఇఓ ప్రభాకర్,పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీప్రియ ఎపీఎం చంద్రకళ లు వారి కార్యాలయాల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తాటిపార్తి శైలేందర్ రెడ్డి,బీఆరెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్,ఎండ పల్లి లో తెరాస మండల పార్టీ ఆధ్వర్యంలో సింహాచలం జగన్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం అసువులు బాసిన అమవీరుల త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారంనాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్., కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం సిపిఓ వద్ద ఏసిపి సీసీఆర్బి జి.విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం గౌరవ వందనాలు స్వీకరించి, పాల్గొన్న సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవీ.రామకృష్ణారావు



కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి. రామకృష్ణారావు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, కొత్తపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి, మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, కుర్ర తిరుపతి, సుధగోని మాధవి కృష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకూరు మోహన్, శాతవాహనయూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి సంజయ్



కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) : కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని సోమవారం రోజున కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్ , కొట్టే మురళీకృష్ణ , కోడూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని , వారందరినీ ఓదార్చారు.

## పురపాలక సంఘం అధ్వర్యంలో భారీ ర్యాలీ

- పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ పంపిణీ




జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) : జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుధ్య కార్మికులతో భారి ర్యాలి నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు.. అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్ధికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100 రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

- తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సకలజనుల సమ్మెతోని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు
- బీఆర్ఎస్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు జేకే



జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు జే కే జవాజి కుమార్ ఆధ్వర్యంలో అపర భద్రాద్రి, శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జెకె మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని ఆ అన్యాయాన్ని చూసి సహించలేక టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఉద్యమాన్ని చేశారని ఆయన అన్నారు. 2001లో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి మహాత్మా గాంధీ చూపిన అహింస భాగాన్ని కేసీఆర్ ఎంచుకొని సకల జనుల సహకారంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితి అధ్వాన్నంగా తయారయిందని వారు ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది విద్యార్థులు ఉద్యమకారులు తమ ప్రాణాలను బలిదానం చేశారని ఎంతోమంది జైలుకు వెళ్లి వచ్చారని ఇప్పటికి చాలామంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని జెకె డిమాండ్ చేశారు. కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కూడా మాతో పాటు ఉద్యమంలో పాల్గొన్నారు ఒక ఉద్యమకారుడిగా మా సమస్యలను ఆయన పరిష్కరించాలని వారు కోరారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం తమ సంక్షేమ పథకాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి మాజీ సర్పంచులు కంది దిలీప్ రెడ్డి పుట్టరాజు నేరేళ్ల దామోదర్ దెబ్బేట రాజు ధనుంజయ్ మురళి తదితరులు పాల్గొన్నారు

## నిత్యాన్నదానం ఒక మహత్తరమైన కార్యక్రమం

- అన్నపూర్ణ సేవా సమితి సేవలు అమోఘం
- హుజరాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి



జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) : జమ్మికుంట శివాలయం లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదానం చేయడం ఒక మహత్తరమైన కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయమని హుజరాబాద్ ఏసిపి వి మాధవి అన్నారు. సోమవారం జమ్మికుంట శివాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతోమంది పేదలకు ప్రతిరోజు ఉదయం 11 గంటలకు పరిశుభ్రతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించడం గొప్ప విషయం అని ఆమె అన్నారు. ఒకరోజు కాదు రెండు రోజు లు కాదు ప్రతిరోజు ఉదయం 11 గంటలకు సుమారు 150 నుండి 200 మందికి కడుపునిండా భోజనం పెట్టడం అభినం దించదగ్గ విషయమని ఇలాంటి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు అభినందనీ యులు అని ఆమె ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ఆలయ ఫౌండర్ కొండూరి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ ఆహ్వానం మేరకు ఆలయానికి వచ్చి అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న ఏసీపిని అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ఆలయ ట్రస్టీ కొండూరి దుర్గాప్రసాద్ ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- డీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.సత్యనారాయణ



కరీంనగర్, జూన్ 2(నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం తోపాటు కార్యకర్తలతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఎంతోమంది ఉద్యమకారులు పోరాటాలు త్యాగాల ఫలితంగా వచ్చిన ఈ తెలంగాణలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తూ వారందరి త్యాగాలను గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తూ, మనం సాధించుకున్న తెలంగాణ లో నాడు నియంతృత్వ పాలకుల చేతులు ఉన్నదని గమనించి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలందరికీ రుణపడి ఉంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని, అభివృద్ధి సంక్షేమం విషయంలో ముందడుగు వేస్తున్నది, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తూ మరొకసారి జిల్లా కాంగ్రెస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, ముస్తాక్ అహమ్మద్, వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచం దర్, కర్ర రాజశేఖర్, మునిగంటి అనిల్, కామ్ రెడ్డి రాంరెడ్డి ,వంగల విద్యాసాగర్, నిహాల్, పాడిశెట్టి భూమయ్య, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజకుమార్, మంద మహేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వెన్నము రజితా రెడ్డి, నూనెగోపాల్ రెడ్డి, తోట అంజయ్య, కుర్ర పోచయ్య, అమేర్, స్వప్న , మాదాసు శ్రీనివాస్, బాల భద్ర శంకర్, అస్తపురం తిరుమల, హసీనా, ముల్కల కవిత, యోనా, గంగుల దిలీప్, కోడూరు రవీందర్ గౌడ్,రాచర్ల పద్మ, అనిల్, సుంకర గణపతి, తంగేళ్ళ కిరణ్,ఎడమ సాగర్, పాల్గొన్నారు.

# అవని

## పొద్దున్నే ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తున్నారా..?

### అయితే ఇది మీకోసమే..!




**ఉపవాసం ఉన్నప్పుడు శరీరం వెంటనే అందుబాటులో ఉన్న ఇంధనాన్ని వాడుకుంటుంది. ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తే నేరుగా శరీరంలో పేరుకున్న కొవ్వు కరుగుతుందని కొందరు భావిస్తారు. కానీ నిజానికి శరీరానికి అవసరమైన శక్తిని అందించకపోతే..** శరీరం కండరాల ప్రోటీన్లను కూడా శక్తిగా వాడే ప్రమాదం ఉంది. దీని వల్ల కండరాలు బలహీనపడతాయి. కండరాలు దెబ్బతినకుండా ఉండాలంటే వ్యాయామం ప్రారంభించే ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఇది శక్తిని అందించడమే కాదు.. శరీరం అలసట, తలనొప్పుల నుంచి తప్పించుకుంటుంది. కనీసం 40 నుంచి 45 నిమిషాల ముందు కొద్దిగా స్నాక్ తీసుకుంటే మంచిది. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయడం మంచిది కాదు. వీరు వ్యాయామం మొదలు పెట్టే ముందు తక్కువ మొత్తంలో అయినా శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవడం అవసరం. ఇది బీపీ, షుగర్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. తక్కువ క్యాలరీలతో శక్తినిచ్చే డ్రింక్ లు వ్యాయామానికి ముందు తీసుకోవచ్చు. ఉదాహరణకు బ్లాక్ కాఫీ లేదా కెఫిన్ ఉన్న ప్రీ వర్కవుట్ డ్రింక్స్. ఇవి అలసటను తగ్గించి.. శక్తిని పెంచుతాయి. అయితే ఇవి పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఆయాసం లేకుండా శక్తి పొందాలంటే చిన్న అరటిపండు, యాపిల్ లేదా పాలతో కలిపి తీసుకునే డ్రైఫ్రూట్స్ బాదం, అంజీరా చాలా మంచివి. ఇవి శక్తిని త్వరగా అందిస్తూ.. వ్యాయామాన్ని సజావుగా కొనసాగించడానికి సహాయపడతాయి. కొంతమందికి ఉదయాన్నే ఏమీ తినాలనిపించదు. అటువంటప్పుడు తేలికపాటి గ్లూకోజ్ నీరు తాగడం ఒక మంచి ఎంపిక. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వర్కవుట్ మధ్యలో కూడా దీనిని తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో వ్యాయామం చేసే ముందు మీ శరీరానికి తగిన శక్తిని అందించడం చాలా ముఖ్యం.

# మినీ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందా?

### మీ ప్రమాద కారకాలను ఇలా తెలుసుకోండి!

ఈ రోజుల్లో గుండె సంబంధిత వ్యాధులు సర్వసాధారణంగా వస్తున్నాయి. కొన్నిసార్లు ప్రజలు తాము ఎదుర్కొంటున్నది ఇదేనని గ్రహించలేరు. ఆలస్యంగా నిర్ధారణ అయిన ఫలితంగా చివరికి పెద్దగా ఆశ ఉండదు. ఇవన్నీ మనం నడిపించే జీవనశైలి, మనం తీసుకునే ఆహారం, మనం చేసే వ్యాయామం వంటి వాటిపై ఆధారపడి ఉంటాయి. ఇవన్నీ మన గుండె వాస్తవానికి ఎంత ఆరోగ్యంగా ఉందో నిర్ణయించడంలో సహాయపడే సహాయక కారకాలు. మనం గుండెపోటు లేదా మినీ స్ట్రోక్ గురించి ఆలోచించినప్పుడు, తీవ్రమైన దృశ్యాలను ఊహించుకుంటాం. ఇది పూర్తిస్థాయి స్ట్రోక్ లాగా కాకుండా, మినీ స్ట్రోక్ సాధా రణంగా కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఎటువంటి శాశ్వత నష్టాన్ని కలిగించదు. కానీ ఇది మరింత వినాశక రమైన స్ట్రోక్ రాబోతుందనే తీవ్రమైన హెచ్చరిక. మీరు ప్రమాదంలో ఉన్నారో లేదో తెలుసుకోవాలనుకుంటున్నారా? చిన్న అలవాట్లు కూడా మినీ స్ట్రోక్ ప్రమాదాన్ని ఎలా పెంచుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### మినీ స్ట్రోక్ అంటే ఏమిటి?

మెదడులోకి రక్తం గడ్డకట్టడం వల్ల రక్త ప్రవాహం క్లుప్తంగా నిరోధించినప్పుడు తాత్కాలిక ఇస్కీమిక్ దాడి (TIA) సంభవిస్తుంది. పూర్తి స్ట్రోక్ లాగా కాకుండా, TIA లక్షణాలు సాధారణంగా గంటల్లో లేదా నిమిషాల్లోనే తగ్గిపోతాయి. అయితే మినీ స్ట్రోక్ వచ్చిన ప్రతి 3 మందిలో ఒకరికి ఒక సంవత్సరంలోపు పెద్ద స్ట్రోక్ వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### మినీ స్ట్రోక్‌కు దోహదపడే అంశాలు



**దీర్ఘకాలిక నిద్ర లేమి...**

క్రమం తప్పకుండా 7-8 గంటల కంటే తక్కువ నాణ్యమైన నిద్రపోవడం వల్ల శరీరంలో మంట, రక్తంలో చక్కెర పెరుగుదల, ఇన్సులిన్ నిరోధకత పెరుగుతాయి. ఇవన్నీ ధమనులమనులలో ఫలకాలుగా ఏర్పడటానికి దోహదం చేస్తాయి. ఈ పరిస్థితులు రక్తం గడ్డకట్టడానికి అనువైన పరిస్థితులను సృష్టిస్తాయి. ఇది తాత్కాలిక ఇస్కీమిక్ దాడి లేదా మినీ స్ట్రోక్‌కు దారితీస్తుంది.

**వాయు కాలుష్యానికి గురికావడం...**

ట్రాఫిక్ కాలుష్యం నుండి వచ్చే సూక్ష్మ కణాలు మీ ఊపిరితిత్తులను మాత్రమే ప్రభావితం చేయవని పరిశోధన నిర్ధారించింది. అవి రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి ధమనుల గట్టిదనాన్ని కలిగిస్తాయి. దీనివల్ల చిన్న స్ట్రోక్‌ల ప్రమాదం పెరుగుతుంది. మీకు గట్టిపడిన ధమనులు ఉంటే, అది మెదడుకు రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. ఇది స్ట్రోక్‌ను అనుకరించే తాత్కాలిక అడ్డంకులకు కారణమవుతుంది.

**దీర్ఘకాలిక ఒత్తిడి అండ్ కార్టిసాల్ ఓవర్లోడ్**

ఎల్లప్పుడూ ఒత్తిడికి గురై, కష్టపడి పనిచేసే వ్యక్తా? అయితే అధికఒత్తిడి స్థాయిలు కార్టిసాల్‌లో పెరుగుదలకు దారితీస్తాయి. ఇది రక్తపోటు, ధమనుల వాపును పెంచడం ద్వారా మీ వాస్కులర్ వ్యవస్థను నేరుగా ప్రభావితం చేస్తుంది.

**పేగు ఆరోగ్యాన్ని విస్మరించడం..**

అసమతుల్యమైన గట్ మైక్రోబయోమ్ జీవక్రియ వాపుకు దారితీస్తుంది. కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెరను నియంత్రించే మీ సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. పోషకాహార లోపాలను తాజా, ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో లేనప్పుడు, ప్రజలు అల్ట్రా ప్రాసెస్డ్, అధిక సోడియం ప్యాక్ చేసిన ఆహార ఎంపికల వైపు మొగ్గు చూపుతారు. ఇది వాస్కులర్ వ్యాధుల ప్రమాదాన్ని నేరుగా పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ అండ్ అధిక రక్తపోటు మినీ స్ట్రోక్‌కు రెండు ప్రధాన కారణాలు.

**పేలవమైన దంత పరిశుభ్రత - చిగుళ్ల వ్యాధి..**


చిగుళ్ల వ్యాధి వల్ల కలిగే వాపు ధమని ఫలకం అస్థిరతకు దోహదం చేస్తుంది. ఇది మినీ స్ట్రోక్‌లకు కీలక కారణం. వాపుకు కారణమయ్యే పీరియాడోంటల్ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతుంది. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

# వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి..

### చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!

ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.





# నినాదం మార్కెట్ NINADAM MARKET

### ఏడో ఏడాదీ సింగపూర్ నుంచే భారత్‌కు అత్యధిక ఎఫ్‌డీఐ

భారత్‌కు అత్యధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) గమ్యస్థానంగా వరుసగా ఏడో ఏడాదీ సింగపూర్ నిలిచింది. ఈ దేశం నుంచి భారత్‌కు 2024-25లో అత్యధికంగా 15 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐ వచ్చింది. 2023-24లో వచ్చిన 11.7 బిలియన్ డాలర్లతో పోలిస్తే పెరిగింది. ఇక గత ఆర్థిక సంవత్సరంలో భారత్‌కు విదేశీ పెట్టుబడులు 13 శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈక్విటీ పెట్టుబడులు, రీఇన్వెస్టెడ్ ఎర్నింగ్స్, ఇతరత్రా మూలనిధులు కలిపి మొత్తంగా భారత్‌లోకి వచ్చిన ఎఫ్‌డీఏ కూడా 14 శాతం పెరిగి 81.04 బిలియన్ డాలర్లకు చేరింది. గత మూడేళ్లలోనే ఇది అత్యధికంగా కావడం గమనార్హం. 2024-25లో భారత్‌కు వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో సింగపూర్ వాటా సుమారు 19 శాతం వరకు ఉంది. 2018-19 నుంచి భారత్‌కు సింగపూర్ నుంచే అత్యధికంగా ఎఫ్‌డీఐ వస్తోంది. 2017-18లో అత్యధికంగా మారిషస్ నుంచి ఎఫ్‌డీఐను భారత్ ఆకర్షించింది.


### వాణిజ్య సిలిండర్ ధర రూ.24 తగ్గింది

హోటళ్లు, ఇతర వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.24 తగ్గింది. దిల్లీలో దీని ధర రూ.1,723.50కు, ముంబయిలో రూ.1,647.50కు చేరింది. గృహావసరాల్లో వాడే సిలిండర్ (14.2 కిలోల) ధరలో మార్పు లేదు. విమానాల ఇంధనమైన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలు వరుసగా మూడో నెలా తగ్గాయి. దిల్లీలో కిలో లీటరు ధర రూ.2,414.25 (2.82%) తగ్గి రూ.83,072.55కు చేరింది. ముంబయిలో ఏటీఎఫ్ కిలో లీటర్ ధర రూ.77,602.73గా ఉంది.

## భారత్‌లో తయారీకి టెస్లా ఆసక్తిగా లేదు

### కేంద్ర మంత్రి కుమారస్వామి

విద్యుత్తు వాహనాల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో కార్ల తయారీకి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి వ్యాఖ్యానించారు. కానీ, దేశీయంగా షోరూమ్‌లు ఏర్పాటు చేసే ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో విద్యుత్తు కార్ల తయారీని ప్రోత్సహిస్తూ కేంద్ర తీసుకొచ్చిన పథకానికి అవసరమైన మార్గదర్శకాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలియజేస్తూ ఈ విషయాన్ని చెప్పారు. "టెస్లా కేవలం షోరూమ్‌లు ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటంలేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆసక్తి వెల్లడికాలేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సాహక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు" అని కుమార స్వామి పేర్కొన్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్‌లో మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉండగా.. కంపెనీ పనులతో ఆయన



పర్యటన రద్దైంది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్, మస్క్ ఫాక్స్ న్యూస్‌కు ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. దీనిలో భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మా నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం అసాధ్యంగా మారుతోంది. ఉదాహరణ భారతే..! ఇప్పుడు ఆయన (మస్క్) భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన వరకు అది మంచిదే కావొచ్చు.. కానీ, అమెరికా పరంగా అది చాలా అన్యాయమైన నిర్ణయమే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక భారత ప్రధాని మోదీతో భేటీని నాడు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. విద్యుత్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోదీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇక ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ కూడా భారత్‌లో కార్యకలాపాలు విస్తరించడానికి ట్రంప్ ఇష్టపడలేదు. భారత్‌లో తయారైన ఫోన్లు అమెరికా విక్రయించాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని యాపిల్‌కు తేల్చిచెప్పారు.

## భారీ నష్టాల్లో దేశీయ మార్కెట్ సూచీలు..!

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల కారణంగా భారీ నష్టాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. ఉదయం 9.21 సమయానికి సెన్సెక్స్ 712 పాయింట్లు పతనమైన 80,738 వద్ద, నిఫ్టీ 199 పాయింట్లు పతనమై 24,551 వద్ద కొనసాగుతున్నాయి. దొడ్ల డెయిరీ, జీనస్ పవర్, గోద్రెజ్ కన్స్యూమర్, ప్రెస్టేజ్ ఎస్టేట్ షేర్లు లాభాల్లో ఉండగా.. ఇండో కౌంట్ ఇండస్ట్రీస్, ఎంఎంటీసీ, ఐటీ, ఎఫసిస్ లిమిటెడ్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సూచీల్లో హెవీవెయిట్‌గా భావించి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరుతో పాటు.. ఐటీ, లోహ రంగ షేర్లు నష్టపోవడం సూచీలపై ప్రభావం చూపింది. ఐటీ రంగానికి చెందిన ఏప్రిల్-జూన్ త్రైమాసిక పనితీరుపై ఐటీ కంపెనీల యాజమాన్యాలు వెల్లడించే ముందస్తు అంచనాల నేపథ్యంలో ఆ ప్రభావం కూడా మార్కెట్‌పై పడింది. ఆసియా పసిఫిక్ మార్కెట్ సూచీల్లో ఒక్క న్యూజిలాండ్ మినహా మిగిలినవి మొత్తం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. షాంఘై సూచీ 0.47శాతం, జపాన్ నిక్కీ 1.68శాతం




పతనమయ్యాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ స్వల్పంగా పెరిగి రూ.85.52 వద్ద ట్రేడవుతోంది. ఇది శుక్రవారం ట్రేడింగ్ ముగింపు సమయంలో రూ.84.58 వద్ద ఉంది.

### రూ.2000 నోట్లపై ఆర్బీఐ కీలక ప్రకటన



రూ.2 వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) కీలక ప్రకటన చేసింది. ఈ నోట్లను ఉపసంహరించుకుని దాదాపు రెండేళ్లు అవుతున్నా ఇంకా ఆ నోట్లు పూర్తి స్థాయిలో తమకు చేరలేదని ఆర్బీఐ సోమవారం వెల్లడించింది. ఇంకా పెద్ద ఎత్తున చలామణి అవుతున్నాయని తెలిపింది. రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు పేర్కొంది. రూ.2000 నోట్లను అధికారికంగా ఆర్బీఐ 19 మే 2023న చలామణి నుండి ఉపసంహరించుకుంది. 19 మే 2023 నాటికి 98.26 శాతం రూ. 2 వేల నోట్లు తిరిగి వచ్చాయని తెలిపింది. అయితే ఇప్పటికీ ప్రజల వద్ద ఈ నోట్లు ఉండటంతో వాటిని ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో మార్చుకోవచ్చని ఆర్బీఐ తాజాగా ప్రకటించింది.

### నేడు భారీగా పెరిగిన బంగారం ధరలు



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఎందుకంటే పసిడికి ఉన్న వాల్యూ అలాంటిది. ఇక భారతదేశంలో గోల్డ్‌కి మరింత ఫేమ్ ఉంటుంది. ఆడవాళ్ళు ఒంటినిండా నగలతో సింగారించుకుని మురిసిపోవాలని అనుకుంటారు. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు గోల్డ్ రేట్లు భారీగా పెరిగాయి. దీంతో సామాన్య ప్రజలు నిరాశకు గురైతున్నారు. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.89,200 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధరలపై రూ.300 పెరిగి రూ.89,500 ఉంది. అలాగే నిన్న రూ.97,310 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధరలపై ఈ రోజు రూ.330 పెరిగి రూ.97,640 గా ఉంది. ఇక ఇటు వెండి రూ.100 తగ్గి ధరలు కిలో రూ. 1,10,800గా ఉంది.

### పీఎస్‌యూల లాభాల్లో ఎల్ఐసీ టాప్




**దిల్లీ:** గత ఆర్థిక సంవత్సరం (2024-25) జనవరి-మార్చి త్రైమాసికంలో అత్యధిక లాభం నమోదుచేసిన ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)గా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) నిలిచింది. కంపెనీ మార్చి త్రైమాసికంలో రూ.19,013 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన రూ.13,763 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది 38% ఎక్కువ. ఇక రూ.18,643 కోట్ల నికర లాభంతో ఎస్‌బీఐ రెండో స్థానంలో నిలిచింది. పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ రూ.70,901 కోట్ల లాభాన్ని ఆర్జించగా, ఎల్ఐసీ లాభం రూ.48,151 కోట్లుగా ఉంది. కోల్ ఇండియా రూ.9,604 కోట్లు, పీఎఫ్‌సీ రూ.8,358 కోట్లు, ఎన్‌టీపీసీ రూ.7,897 కోట్లు చొప్పున త్రైమాసిక లాభాన్ని ప్రకటించాయి. చమురు రంగంలో ఐఓసీ రూ.7,265 కోట్లు, ఓఎన్‌జీసీ రూ.6,448 కోట్ల లాభాన్ని నమోదుచేశాయి.

## ప్రత్యేక రాష్ట్ర అమరుల ఆశయ సాధనే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్



**గోదావరిఖని జూన్ 02 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా అంతర్గా మండలం పెదంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు దొరల గడిలా పాలన చూసామని, ఇప్పుడు ప్రజాపాలన కొనసాగుతుందని అమరవీరులు ఏ ఆకాంక్ష కోసం వారి ప్రాణాలు త్యాగం చేశారో వారి ఆకాంక్ష వారి ఆశయాలు సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరేటి మహేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమనవేని కోటి గుజ్జుల సుధాకర్ రెడ్డి,నాడెం అంజన్న, ఉప్పుల అశోక్ బీరెల్లి ప్రశాంత్ బుష్పాక సాగర్ ఉప్పుల వెంకటేష్ పెండ్యాల వెంకటేష్ వేల్పుల కుమార్ తమానవేణి మల్లయ్య, మేరుగు భూమయ్య, పైడిపెల్లి నందన్న, లేశెట్టి మల్లయ్య, గోలి సత్తయ్య,తమ్మన్నావేణి గంగయ్య, ఉప్పులేటి బానేష్, తమన్నావేణి పోచయ్య,మాదాసు రాజయ్య, బోయపోతు మల్లేష్, తమానవేణి మల్లేష్, తమ్మన్నావేణి రాజేష్,కోలా బాపు, పెండ్యాల సతీష్, మెరుగు సతీష్, తిరుపతి, మెరుగు నర్సయ్య, వడ్లకొండ శ్రీనివాస్, అగ్గిలా మల్లేష్, తమానవేణిరవి, తమానవేణి కుమార్, బోట్లకుంట లచ్చుమల్లు, మానేంపెల్లి రమేష్, ఆడెపు కుమార్, ఆడెపు సంతోష్, మగ్గిడి అనిల్,మణిక మహేష్,అగ్గిలా రవి, బోట్లగుంట సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళిక విజయవంతానికి కృషి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్..
- మున్సిపల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**సుల్తానాబాద్ జూన్ 02 (నినాదం న్యూస్):** ఒక మార్పు అభివృద్ధికి మలుపు, స్వచ్ఛత పై తొ లి అడుగు నినాదంతో,వంద రోజుల ప్రణాళిక విజ యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ సిబ్బందికి పిలు పు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ జా తీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహిం చారు.అనంతరం గౌరవ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ ఆదే శాల మేరకు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని ము న్సిపాలిటీలలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు, స్వచ్ఛతపై తొలి అడుగు అనే నినాదంతో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పా రిశుద్ధ కార్మికులు, మెప్మా, ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది తో వంద రోజుల ప్రణాళికా విజయానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జూన్ 02 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు అందు బాటులో నాణ్యమైన వైద్యాన్ని అందించి, పేదల కు అండగా నిలవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు కామాక్షి క్లినిక్ యజ మాన్యానికి సూచించారు.సోమవారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాల యం ప్రక్కన కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ను పె ద్దపల్లి గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అం దుబాటులో నాణ్యమైన వైద్యాన్ని అందించి పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. విలువైన వై ద్యాన్ని అందుబాటులో ఉంచి వారి ప్రేమ అనురా గాలు పొందాలనియజమాన్యానికి సూచించారు .ప్రతిరోజు జనరల్ సర్జన్ వెంగళ తేజస్విని అందు బాటులో ఉంచి వైద్య సేవలు అందించాలని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా కామాక్షి క్లినిక్ మెడికల్ జనరల్ స్టోర్ యజమానులు కోడూరి రమేష్ మౌ నిక దంపతులను అభినందించారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీ నివాస్,పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌ డ్,కుమార్ కిషోర్ తో పాటు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరి

# షాప్‌ని ప్రారంభించిన మనాలి



**గోదావరిఖని జూన్ 02 (నినాదం న్యూస్):** గోదావరిఖని నగరంలోని లక్ష్మీనగర్ లో నూతనంగా ఏర్పాటైన "శ్రీ మహా ఫాన్సీ 1 గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ షాపు ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి, సామాజిక సేవాకారిణి,మక్కాన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం హర్షాతిరేకాల మధ్య జరిగింది.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, పొదుపు వ్యాపార రంగంలో మహిళలకు ఆకర్షణీయమైన ధరలకు మెరుగైన డిజైన్లతో అందుబాటులో ఉండే జ్యువెలరీ షాపులు అవసరం. ఈ దిశగా శ్రీ మహా ఫాన్సీ జ్యువెలరీ షాప్ ఓ మంచి ప్రయత్నం. మహిళల అభిరుచులకు అనుగుణంగా ట్రెండీ, స్టైలిష్, ఖరీదుకేమీ కాకుండా అందుబాటులో ఉండే ఆభరణాలు ఇక్కడ లభ్యమవుతాయని ఆశిస్తున్నాను, అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. షాప్ యజమానులు మాట్లాడుతూ, "ప్రతి తరం అభిరుచులను దృష్టిలో ఉంచుకుని మేము వెరైటీ కలెక్షన్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. నాణ్యతతో పాటు వినియోగదారుల సంతృప్తే మా లక్ష్యం, అని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శం తెలంగాణ

### -ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ రావు






**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. నస్పూర్లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, వినోద్ లతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంతం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వార జిల్లాలో రెండు కోట్లకు పైగా మహిళలకు లబ్దిచేకూరిందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి నెల లక్షకు పైగా నివాసాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళ శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టాడం జరిగిందని పేర్కొన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరగుతుందని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారారికి భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టి పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని బీమారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా 2148 దరఖాస్తులు స్వీకరించగా 1010 సాదాబైనమాకు సంబందించిన దరఖాస్తులు రాగా వీటిపై కోర్టులో కొనసాగుతున్నందున తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు మిగిలిన 1138 దరఖాస్తులలో 802 పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని జిల్లాలో 7820 మంది చికిత్సలు పొందగలిగారని పేర్కొన్నారు.

**సన్న బియ్యం సంతోషం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పదకంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో 2.28 లక్షల మంది కార్డు దారులకు ప్రజా. పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నాడు.

**యువతకు ఉపాధి, ఉద్యోగాలు..**

యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని పేర్కొన్నారు. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామని తెలిపారు.రాజీవ్ అభయ హస్తం పథకం క్రింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. జిల్లాలోని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించి గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ అందించడంతో ఎంతో మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తూ సకాలంలో పౌష్టికాహారం అందించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని పేర్కొన్నారు.

**సొంతింటి కల సాకారం..**

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నాము. జిల్లాకు 11258 ఇండ్లు కేటాయించగా 7158 ఇండ్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అమరుల స్థూపానికి నివాళులర్పించారు. స్టాళ్లు సందర్శించారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో అత్యధిక వడ్ల కోనుగోలు

- పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్
- 2197 మంది రైతుల నుండి 155926.40 క్వింటాల్ల వడ్ల కొనుగోలు
- 36 కోట్ల 15లక్షల 49 వేల 247 వందల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతల్లో జమ



**సుల్తానాబాద్, జూన్ 02 (నినాదం న్యూస్):** ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహ కారంతో అత్యధిక వడ్ల కొనుగోలు చేశామని పిఎ సిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పుర స్కరించుకొని సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యా లయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించి స్వీ ట్లు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో వి విధ గ్రామాలలో 10 వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను రబీ సీజన్ లో ఏర్పాటుచేసి, 21 98 మం ది రైతుల నుండి అత్యధికంగా 155926.40 క్విం. టాళ్ల వరిధాన్యాన్ని పారదర్శకంగా కోనుగోలు చేసి రికార్డు సృష్టించామని అన్నారు. ఇంత మొత్తంలో కొనుగోలు చేయడం ఇదే మొదటి సారి అని అ న్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో అత్యధిక వడ్లు కొను గోలు చేసి 2197 మంది రైతుల బ్యాంకు ఖాతా ల్లోకి 36 కోట్ల 15 లక్షల 49 వేల 247 వందల రూ పాయలను జామ చేశామని అన్నారు. ఇందుకు సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావుకి,జిల్లా కలెక్టర్, జిల్లా సహకార సంఘం అధికారులకు, సహకార సంఘం అధికా రులు సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు ముద్దసాని సురేష్ రెడ్డి, కూకట్ల ఓదెలు, పన్నాల రాములు, బండ గోపాల్,పోచమ్మ, కమ లమ్మ, లచ్చయ్య, సంఘకార్యదర్శి బూరుగు సం తోష్ సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాటకు బానిసై దొంగగా మారిన డిగ్రీ విద్యార్థి



**సుల్తానాబాద్,జూన్ 02 (నినాదం న్యూస్):** పేకాటకు బానిసైన డిగ్రీ విద్యార్థి అప్పుల పాలై, దొంగగా మారి జైలు పాలయ్యాడు. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మే 28న సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి శివారు లోని మామిడి తోట వద్ద రామినేని రమ్య అనే మ హిళ మామిడి పండ్లువిక్రయిస్తుండగా,అటుగా ద్వి చక్ర వాహనంపై వెళ్తున్న కరీంనగర్ జిల్లా మానకొం డూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన కాల్వ రాజు(21) అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న రమ్య దగ్గరికిమామిడి పండ్లు కొనడానికి వెళ్లి,పండ్లు తూ కం వేస్తున్న రమ్య మెడలో ఉన్న రెండు తులాల పుస్తెలతాడును లాక్కొని ద్విచక్ర వాహనంపై పారి పోయాడు. రమ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకుపోలీసు లు కేసు నమోదు చేసుకున్నారు. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు, అ త్యాధునిక టెక్నాలజీ సహాయంతో దొంగను గమ నించారు. ఆదివారం సాయంత్రం కోమండ్లపల్లి శి వారులో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహి స్తుండగా కాల్వ రాజు పోలీసులను గమనించి అ నుమానాస్పదంగా వ్యవహరించడంతో అదుపు లోకి తీసుకొని విచారణ చేపట్టారు. దొంగలించిన పుస్తెలతాడును కరీంనగర్ లో విక్రయించేందుకు వెళుతున్నట్లుగా పోలీసులవిచారణలో పేర్కొన్నా డు. అదుపులోకి తీసుకున్న రాజును పోలీసులు రిమాండ్ కు తరలించారు. దొంగను చాకచక్యంగా గమనించి, పట్టుకున్న సుల్తానాబాద్ హెడ్ కాని స్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్ లు రమేష్, రాజ్ కుమార్, అరుణ్, వేణు, కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ కానిస్టేబుల్ సదానందం, పొత్కపల్లి ఎఎస్సై రత్నా కర్, హెడ్ కానిస్టేబుల్ కిషన్ లను ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని జూన్ 02 (నినాదం న్యూస్) :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం," అని వెల్లడించారు. అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేదికపై స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

## సింగరేణిలో..

# ఆవిర్భావ వేడుకలు అట్టర్ ప్లాప్






**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 2 (నినాదం న్యూస్):** సింగరేణి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అట్టర్ ప్లాప్ అయింది. సోమవారం సాయంత్రం సింగరేణి అధికారులు ఏ ర్పాట్లు ఘనంగా చేశారు. ఉద్యో గులు మాత్రం చూసేందుకు ఎవరు ఆసక్తి చూపలేరు. సింగరేణి కార్మికు లు వారి కుటుంబీకులతో పెద్ద మొత్తంలో వస్తారని అధికారులు భావించారు. కానీ అలాంటిదేమీ చోటు చేసుకోలేదు. శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ మాట్లాడుతుండగా కాలి కుర్చీలతో దర్శనం ఇచ్చింది. ఎవరు లేకపోవడంతో వేడుకలు వెలవెలబోయింది. ఈ ఏడాది స్టాల్ నిర్వాహకులు సైతం అంతగా ఆసక్తి చూపలేదు. ఉద్యోగులు వేడుకలకు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## కేసీఆర్‌తోనే తెలంగాణ కల సాకారం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 2(నినాదం న్యూస్):** నాలుగు కోట్ల ప్రజల దశాబ్దాల నాటి కలను సాకారం చేసిన ఘనత కెసిఆర్ దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. నస్పూర్ లోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..14 ఏళ్ల అలుపెరుగని పోరాటంతో,ఉద్యమ రథసారధి కేసీఆర్ గారి సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సహకారం అయిందని తెలిపారు.కొట్లాడి సాధించుకున్న తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ భారతదేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకి, కేంద్ర ప్రభుత్వానికి దిక్సూచిగా నిలిచిందని అని అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఉన్న 6 గ్యారంటీలను అమలు చేయాలని అన్నారు. ఎన్నో హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం,వారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, టీబీజీకె ఎస్ నాయకులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తెలంగాణ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 02(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన శాసనమండలి ఉపాధ్యక్షులు డా. బండ ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వరి మరియు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ శాసనసభ్య లు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ శ్రీనివాస్ రావు, డీఎఫ్ఓ నీరజ్ కుమార్, అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శు క్లా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలోనే నిలిపింది కేసీఆర్



**సుల్తానాబాద్,జూన్ 02 (నినాదం న్యూస్):** 14 సంవత్సరాలు సుధీర్ఘ పోరాటం చేసి సాధించు కున్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పరి పాలనలో కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశం లో నే ముందుఉంచాడని మిర్జంపేట్ గ్రామ బి ఆర్ ఎస్ నేతలు కేసీఆర్ ను కొనియాడారు. తెలంగాణ ఆవిర్బావదినోత్సవం సందర్భంగా తెలంగాణ రా ష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పెద్దపల్లి మాజీ శాస నసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాలతో కా ల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ పుప్పాల నాగార్జున్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు కల్వల కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీగా బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలుగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. మాజీ స ర్పంచ్ సిరికొండ కొమురయ్య, గోపు సతీష్, ఓదె లు గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు మూల వెంక టేష్, పుల్లూరి కుమార్, మూల రాజు, సిరికొండ సదానందం, మూల శ్రీనివాస్, గోపు సంపత్, సల్ల రాజు, గోపు కుమార్, తిరుపతి, శ్రీకాంత్, బద్రి, సంపత్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అందరం తోడ్పడుదాం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ (ప్రతినిధి జూన్ 2 (నినాదం న్యూస్) : జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పని చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారంతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం జిల్లా ప్రజలకిచ్చిన సందేశంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది పోరాటాల వల్ల తెలంగాణ సాధించుకోగలిగామని, తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగిందని, నల్గొండ అంటే నమ్మకానికి ప్రతిరూపమని, పోరాటాల పొద్దు పొడుపు అని, అలాంటి నల్గొండలో పుట్టడం సంతోషమని అన్నారు. ప్రజా భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే తెలంగాణ రైజింగ్- 2047 పేరున పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలను రూపొందించిందని ,ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు.ఆడబిడ్డల సంక్షేమంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయగా, 203 కోట్ల 78 లక్షల రూపాయలు లబ్ది చేకూర్చడం జరిగిందని, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పథకం కింద రెండు లక్షల 34994 మంది లబ్దిదారులకు 6 లక్షల 47 వేల సిలిండర్లు ఇవ్వగా, ప్రభుత్వం సబ్సిడీ కింద 18కోట్ల 58 లక్షల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్లతోపాటు, విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా మహిళ శక్తి పథకం కింద జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నామని తెలిపారు. రుణమాఫీ కింద జిల్లాలో రెండు లక్షల 33,981 మంది రైతులకు జమ చేయడం జరిగిందని, యాసంగి ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఐదు లక్షల 91729 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచామని, రైతులకు ఖాతాలలో 1210 కోట్ల రూపాయలను చెల్లింపులు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీలకు సాలీనా 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసేందుకు గాను 25603 కుటుంబాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో నాలుగు లక్షల 84210 మంది కుటుంబాలకు 997 చౌక ధర దుకాణాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరు జిల్లాలో చొప్పున 8 వేల 868 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని అంది స్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం చేసామని, పారదర్శకంగా కుల గణన నిర్వహించి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని ,యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం జరిగిందని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా, నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ, మునుగోడు నియోజక వర్గాలలో ఈ పాఠశాలలకు శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, భవిత కేంద్రాలలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ఒక కోటి 20 లక్షలు అనుమతులు ఇచ్చామని ,అన్ని పాఠశాలలకు మూడు లక్షల 54 వేల పాఠ్య పుస్తకాలు, 6 లక్షల 20వేల నోట్ పుస్తకాలు ఇచ్చామని ,జిల్లాలో నాలుగు ఐటిఐలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్ల 77 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో భాగంగా నిర్వహించిన ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా ఆసియా దేశాలకు చెందిన 25మంది సుందరీమణులు బుద్ధవనాన్ని సందర్శించడం జరిగిందని చెప్పారు. నీటిపారుదల కింద జిల్లాలో ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద పదివేల 100 ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇటీవల కాలంలో 37 ఎకరాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించుకోవడం జరిగిందని, ఐదు ఎకరాలలో 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన శంకుస్థాపన చేయడం జరిగిందని ,ప్రభుత్వ ఆసుపత్రిలో 24 కోట్ల రూపాయలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. .కనగల్ మండలంలో ఒక కోటి 58 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభం చుకోవడం జరిగిందని, అంతేకాక దేశంలోనే మొదటిసారిగా గ్లూకోమా కంటి పరీక్షల కనగల్లులో ప్రారంభించడం జరి గిందన్నారు. నల్గొండలో లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠం, శివాలయం గుట్ట ఘాట్ రోడ్ నిర్మాణానికి 140 కోట్ల రూపాయలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయని, నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 36 కోట్లతో ఆదనపు భవనాన్ని నిర్మించనున్నామని, ఈ పనులు పురోగతిలో ఉన్నాయని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు వెళ్లేందుకు నామ్ రోడ్డు పనులను కలుపుతూ నాలుగో వరుసల సిసి రోడ్డు నిర్మాణానికి 236 కోట్లు మంజూరు చేయబడ్డాయన్నారు. జిల్లాలో 86 కోట్ల 80 లక్షల రూపాయలతో 35 ఉపవిద్యుత్ కేంద్రాలు మంజూరయ్యాయని వెల్లడించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. అభివృద్ధిని తెలిపే విధంగా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ముందు మంత్రి క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాల నుంచి అమరులకు నివాళులర్పించా

---

వైద్యం మానవీయ కోణంలో అందించాలి

పేదల ఆరోగ్యంకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి - ప్రణవ్

అట్టహాసంగా శ్రీ లక్ష్మీనరసింహా ఆసుపత్రి ప్రారంభం....



# పేదల ఆరోగ్యానికి ధీమా.. 'శ్రీ లక్ష్మీ నరసింహా'...

జమ్మికుంట, జూన్ 2 (నినాదం న్యూస్) పేద ప్రజలకు అతితక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలను అందించాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో డాక్టర్ కె సురంజన్, కె.లావణ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి నరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడారు ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందని, ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జమ్మికుంట లాంటి పట్టణంలో సకల సదుపాయాలతో ఓ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం మంచి పరిణామం అని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని జమ్మికుంటలో అందించే విధంగా డాక్టర్ కే సురంజన్ చేస్తున్న సాహసాన్ని ప్రణవ్ అభినందించారు. హాస్పిటల్



కి వచ్చే రోగులను మానవీయ కోణంలో చూసి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తాము సహాయ సహకారాలు అందిస్తామని ప్రజలకు మాత్రం తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం హాస్పిటల్ ను పరిశీలించి నిర్వాహకుల్ని అభినందించారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిళి రమేష్, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఐఎంఏ డాక్టర్ల బృందం బిజెపి నాయకులు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ నిమ్మల సతీష్ సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంటలో మల్టీవైద్యం కల్పన అభినందనీయం

**- ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి..**

జమ్మికుంట పట్టణంలో అన్ని హంగులతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం శుభసూచకమని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ యజమాని డాక్టర్ కే.సురంజన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించటమే లక్ష్యం...

**- డాక్టర్ కే.సురంజన్..**

శ్రీ లక్ష్మీ నరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ కే సురేందర్ మాట్లాడుతూ, తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమకు డబ్బు ముఖ్యం కాదని పేదలకు సేవ చేయడమే తన సంకల్పమని గత ఏళ్లుగా వైద్యరంగంలో ఉండి ఎంతో మందికి సేవలు అందించడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా అదే మెరుగైన వైద్య సేవలను అందించడానికి తాము తమ డాక్టర్ల బృందం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సొంత బిల్డింగులు అన్ని రకాల వసతులతో హాస్పటల్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని జమ్మికుంట పట్టణ మండల పరిధిలోని ప్రజలు చుట్టుపక్క మండలాల ప్రజల వినియోగించుకోవాలని ఆయన కోరారు.



---

## అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

**రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య**

**జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



భూపాలపల్లి, జూన్ 2 (నినాదం న్యూస్): అభివృద్ధి సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి విచ్చేసిన ఆయన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయానికి చేరుకుని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల ద్వారా అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ. కార్యక్రమాలను వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల 384 సంఘాలకు 255 కోట్ల 82 లక్షలు బ్యాంకు లింకేజి రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3 వేల 98 సంఘాలకు 256 కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి చేపట్టామని, మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పి కిరణ్‌ఖరే, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, ఏఎస్పి నవీన్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

NINADAM CINEMA

## అక్టోబర్ 17న రానున్న సిద్దూ.. తెలుసు కదా !

సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. నీరజ కోన దర్శకురాలిగా పరిచయం కానున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. సిద్ధు తన స్టైల్‌లో ఫన్నీగా దీన్ని రివీల్ చేశారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి ఇద్దరూ సిద్ధుతో వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు చూపిస్తూ.. అక్టోబర్ 17న ఈ సినిమా విడుదల కానున్నట్లు తెలిపారు.

## వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత



పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్‌లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.

## కమల్ క్షమాపణలు చెప్పేవరకు థగ్‌లైఫ్ ఆపాల్సిందే



కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్‌హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్‌ని రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం. మా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కమల్‌హాసన్ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధంగాలేరు. ఈ సినిమా ఇక్కడ ఎలా విడుదల అవుతుందని కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం. నరసింహలు అన్నారు. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు కన్నడ నాట తీవ్ర వివాదంగా మారాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ నేతలు కూడా కమల్‌హాసన్ తీరును తప్పుపడుతున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని, అది కమల్‌హాసన్‌కి తెలియదన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ బీవై విజయేంద్ర క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తనకు క్షమాపణ చెప్పే ఆలోచనలేదని కమల్ స్పష్టం చేశారు.



## కాలానుగుణంగా నటులు మారాల్సిందే..!

**నటి విద్యాబాలన్ అభిప్రాయం**

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటును విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.

## ఖరీదైన వస్తువులకు నేను దూరం: మృణాల్



మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మాములుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షలోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్‌లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.

## నెగెటివ్ ప్రచారం నా సినిమాను ఆపలేవు

**నా అభిమానులంతా నా వెంటే ఉన్నారు : నటుడు ధనుష్ ఆవేశ పూరత స్పీచ్**

కుబేర'తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్ . ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం 'కుబేర'. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 సంవత్సరాలుగా నా వెంటే ఉంటున్నారు. మీరెంత నెగెటివి ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారని ధనుష్ పవర్‌ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదని తెలిపారు. ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'కుబేర'లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటుడని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741